26న సిపిఐ శతాబ్ది ఉత్సవాలు

సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి

విశాలాంధ్ర-తిరుపతి: సిపిఐ జనవరి 18న చలో శతాబ్ది ఉత్సవాలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలి అని సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం తిరుపతి గంధమనేని శివయ్య కృష్ణారెడ్డి భవన్ లో సిపిఐ నగర కార్యవర్గ సమావేశం నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మురళి మాట్లాడుతూ సిపిఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున పార్టీ బహిరంగ సభలు, సదస్సులు, ప్రదర్శనలు చేపట్టడం జరుగుతుంది అన్నారు. తిరుపతి జిల్లా వ్యాప్తంగా పార్టీ జెండాలు ఆవిష్కరించడం, ర్యాలీలు, బహిరంగ సభలు నిర్వహించాలని కోరారు. ప్రధానంగా తిరుపతి నగరంలో వార్షికోత్సవాన్ని పండగ వాతావరణం లో జరిపించాలి అన్నారు. ఈ నేపథ్యంలో జనవరి 18 న చలో ఖమ్మం కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది అన్నారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా తో పాటు సిపిఐ ఎంఎల్ ఏ లు, ఎం పి లు హాజరు అవుతున్నారు అన్నారు. ఈ సభలో 100 సంవత్సరాలలో పార్టీ చేపట్టిన ప్రజా ఉద్యమాలు, విజయాలను చర్చించడం జరుగుతుంది అన్నారు. కావున జిల్లా వ్యాప్తంగా పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలి అని పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో సిపిఐ నగర కార్యదర్శి విశ్వనాథ్, సహాయ కార్యదర్శి బండి చలపతి, కార్యవర్గ సభ్యులు

ఎస్ డి రవి, శివ, కే వై రాజా, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ బలరాం, పద్మనాభ రెడ్డి, మహేంద్ర, ఉదయ్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరాయే లక్ష్యం

- రైతులకు పగటిపూట 9 గంటల విద్యుత్తు
- సోలార్ విద్యుత్తుకు ప్రోత్సాహం
- రాష్ట్ర ఇంధన శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడి

విశాలాంధ్ర-తిరుపతి: రాష్ట్రంలోని విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్తును సరఫరా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఇంధన శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఇంధన పరిరక్షణ వారోత్సవాల సందర్భంగా తిరుపతిలోని ఎస్వార్ కన్వెన్షన్ హాల్ లో ఏపీఎస్పీడీసీఎల్ ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ను మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదివారం సాయంత్రం సందర్శించారు. ఎగ్జిబిషన్ లోని ప్రతి స్టాల్‌ను సందర్శిస్తూ విద్యార్థులతో ముచ్చటించారు. అయి ప్రాజెక్టులను గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. స్టాల్స్ ఏర్పాటు పట్ల విద్యార్థులను, ఉపాధ్యాయులను, ఏపీఎస్పీడీసీఎల్ అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పీఎం కుసుమ్ పథకం కింద సోలార్ విద్యుత్తును ఉత్పత్తి చేయడం ద్వారా రైతులకు మరింత నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేసేందుకు చర్యలు చేపడుతున్నామని వివరించారు. పీఎంసూర్యఘర్ పథకం కింద 20 లక్షల గ ృహ వినియోగదారులకు రూఫ్ టాప్ సోలార్ సిస్టం ను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. సోలార్ విద్యుత్ ప్రోత్సహించడం ద్వారా వినియోగదారులు విద్యుత్ బిల్లును కూడా ఆదా చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. సోలార్ విద్యుత్తుపై గ్రామస్థాయిలో అవగాహనను పెంపొందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు సాంకేతిక రంగాల్లో అవగాహనను పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అంతకుముందు ఏపీ ఎస్పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి మాట్లాడుతూ ఎగ్జిబిషన్లోని ప్రతి స్టాల్ ను అదుతంగా ఏర్పాటు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ రెండు రోజులు పాటు విద్యార్థులు ఆనందంగా స్టాల్స్ ని సందర్శించడం సంతోషదాయకమన్నారు.

విజేతలకు జ్ఞాపిక, ప్రశంసా పత్రం అందజేత

సంస్థ పరిధిలోని 9 జిల్లాల్లో విద్యార్థులకు నిర్వహించిన క్విజ్, వక్తృత్వపు, స్టాల్స్ ఏర్పాటు పోటీల్లో విజేతలకు జ్ఞాపిక, ప్రశంసా పత్రాలను అందజేశారు. క్విజ్ పోటీల్లో కడప జిల్లా నుంచి జీవీవీ నాగిరెడ్డి (10వ తరగతి, ఏపీ మోడల్ స్కూల్, ఖాజీపేట), ఇ. నాగ రిషిత (10వ తరగతి ఏపీ మోడల్ స్కూల్, ఖాజీపేట), వై.ప్రణీత్ రెడ్డి (9వ తరగతి, ఎస్పీ సీఎం మున్సిపల్ హై స్కూల్, రామేశ్వరం, ప్రొద్దటూరు), వి. వైష్ణవి (9వ తరగతి, వై వి ఎస్ మున్సిపల్ హై స్కూల్, ప్రొద్దటూరు) బృందం విజేతగా నిలిచింది. ఇక ఎస్.అఫీఫా ఫిర్దౌజ్ (9వ తరగతి), ఎంసీ సాయికిరణ్ (9వ తరగతి), పి సమీరా భాను (9వ తరగతి), కె ప్రణీత సాయి శ్రీ యాదవ్ (8వ తరగతి), రవీంద్ర విద్యానికేతన్ కర్నూలు బ ృందం ద్వితీయ స్థానంలో నిలిచింది. అలాగే పి.ధాత్రి సాయి (9వ తరగతి) కే. మోక్షిత (9వ తరగతి, జిల్లా పరిషత్ హై స్కూల్, వరిగొండ), జి. రూపిక (9వ తరగతి) ఎస్కే సనీలా (9వ తరగతి, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల కావలి) బృందం తృతీయ స్థానంలో నిలిచారు. ఇక వక్త ృత్వపు పోటీల్లో తిరుపతి సర్కిల్ గూడూరులోని సిఎస్ ఎం ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న జె. అద్రిజా రావు మొదటి స్థానంలో నిలువగా, చిత్తూరు జిల్లా పైపల్లెలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న కే.మనీషా ద్వితీయ స్థానంలోనూ, అనంతపురం జిల్లాలోని లక్ష్మీ సినర్జీ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న టి.యశస్విని తృతీయ స్థానంలో నిలిచి మంత్రి చేతుల మీదుగా ప్రశంస పత్రాలు, జ్ఞాపకలను అందుకున్నారు. స్టాల్స్ నిర్వహణ పోటీల్లో పిఎమ్ సూర్యఘర్ ప్రాజెక్టును రూపొందించిన తిరుపతి గీతం హైస్కూల్ విద్యార్థులు యం.సి. రుషిల్ సాయి (9వ తరగతి), కె. తేజేశ్వర్ (9వ తరగతి)లు మొదటి స్థానంలో నిలువగా, ఎలక్ట్రిసిటీ మీటర్ రీడింగ్ అంశంలో ప్రాజెక్టును రూపొందించిన తొండవాడ మోడల్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులు కే. లాస్య ప్రియ 5వ తరగతి), ఐ. ప్రతిభ (5వ తరగతి) ద్వితీయ స్థానంలోనూ, తిరుపతి కేంద్రీయ విద్యాలయం లో 7వ తరగతి విద్యార్థులు ఎం రేవంత్ శస్వత్, ఎస్. ఆర్ద్ర, డి.తనుశ్రీ, ఎం.శాన్విక్ లు సోర్స్ ఆఫ్ జనరేషన్ ప్రాజెక్టును రూపొందించి త ృతీయ స్థానంలో నిలిచి మంత్రి చేతుల మీదుగా జ్ఞాపిక ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా విజేతలకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి, చంద్రగిరి నియోజక వర్గ శాసనసభ్యులు వెంకట మణి ప్రసాద్, సూళ్లూరుపేట నియోజకవర్గం శాసనసభ్యులు నెలవల విజయశ్రీ, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్లు కే. గురవయ్య, పి. అయుబ్ ఖాన్, కె. రామ మోహన్ రావు, చీఫ్ జనరల్ మేనేజర్లు జె రమణాదేవి, కె. ఆదిశేషయ్య, పీ.హెచ్. జానకిరామ్, ఎం. ఉమాపతి, పి. సురేంద్ర నాయుడు, ఎం. మురళి కుమార్, తిరుపతి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ వి. చంద్రశేఖర రావు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి భక్తుల భద్రతకు టీటీడీ పెద్దపీట

పోలీస్ శాఖకు 20 బ్రీత్ అనలైజర్లు అందజేత

శ్రీవారి దర్శనానికి తిరుమలకి విచ్చేసే లక్షలాది భక్తుల భద్రతే ప్రధాన లక్ష్యం - టిటిడి ఈఓ

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనంలో ఆదివారం ఉదయం ఈవో కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా పోలీస్ శాఖకు రూ.8 లక్షల విలువైన 20 బ్రెత్ అనలైజర్లను టీటీడీ తరఫున జిల్లా ఎస్పీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, టీటీడీ సివిఎస్వో మురళీక ృష్?,పాల్గొన్నారు.ఈ సందర్భంగా టీటీడీ ఈవో మాట్లాడుతూ, ముఖ్యంగా తిరుమల ఘాట్ రోడ్లలో రోడ్డు ప్రమాదాల నివారణ, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకునే దిశగా ఈ బ్రెత్ అనలైజర్లు కీలకంగా ఉపయోగపడతాయని తెలిపారు. భక్తుల ప్రాణ రక్షణే టీటీడీకి అత్యున్నత ప్రాధాన్యమని, ఇందుకోసం పోలీస్ శాఖకు అవసరమైన ఆధునిక పరికరాలు అందించేందుకు టీటీడీ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, మాట్లాడుతూ:తిరుమల ఘాట్ రోడ్లు అత్యంత సున్నితమైనవి. అక్కడ మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాల ముప్పు ఎక్కువగా ఉంటుంది. టీటీడీ అందించిన ఈ ఆధునిక బ్రెత్ అనలైజర్లతో డ్రంకెన్ డ్రైవింగ్‌పై మరింత సమర్థవంతంగా నియంత్రణ సాధించగలుగుతాం. భక్తుల భద్రతకు టీటీడీ అందిస్తున్న ఈ సహకారం అభినందనీయం. పోలీస్ శాఖ ఈ పరికరాలను పూర్తి స్థాయిలో వినియోగించి ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుంది" అని అన్నారు. ముఖ్యంగా "మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదు. అలాంటి వారిపై కఠిన కేసులు నమోదు చేసి, జైలు శిక్షతో పాటు వాహనాన్ని సీజ్ చేసి కోర్టుకు నివేదిస్తాం. చిన్న అజాగ్రత్త మీ ప్రాణాలనే కాదు, ఇతరుల ప్రాణాలను కూడా హరించే ప్రమాదం ఉంది. దీనివల్ల నష్టం కలిగేది కేవలం తప్పు చేసిన వ్యక్తి కుటుంబానికే కాదు, నిర్దోషులైన ఇతరుల కుటుంబాలకు కూడా తీవ్ర వేదన కలుగుతుంది". ఈ విషయాన్ని ప్రతి వాహనదారుడు గమనించాలి. ఇలాంటి నేరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదు అని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. అనంతరం జిల్లా ఎస్పీ బ్రెత్ అనలైజర్ల పనితీరును టీటీడీ ఈవోకు వివరించారు. మొత్తం 20 పరికరాలలో 04 తిరుమలలో, 04 అలిపిరిలో, 12 తిరుపతిలో ట్రాఫిక్ మరియు లా అండ్ ఆర్డర్ పోలీస్ శాఖలు వినియోగించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి రవి మనోహర ఆచారి (శాంతి భద్రతలు) డిఎస్పి రామకృష్ణ ఆచారి (ట్రాఫిక్) డిఎస్పి చంద్రశేఖర్ (ఏఆర్) మరియు తిరుపతి, పోలీస్ అధికారులు, ట్రాఫిక్ అధికారులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన షణ్ముగం రెడ్డి

విశాలాంధ్ర-పుత్తూరు: అమరావతి ఉండవల్లి నివాసంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెక్కుదుకుప్పం షణ్ముగం రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారంపై వారు చర్చించినట్లు సమాచారం. చిత్తూరు జిల్లా అభివ ృద్ధి, పార్టీ కార్యకర్తల అంశాలపై ముఖ్యమంత్రికి షణ్ముగం రెడ్డి వివరించినట్లు తెలుస్తోంది.

రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి

విశాలాంధ్ర-పాకాల: రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మ ృతి చెందిన సంఘటన ఆదివారం పాకాల మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. ఆదివారం మధ్యాహ్నం సామి రెడ్డి పల్లి గ్రామపంచాయతీ తోటపల్లి సమీపంలోని పూతలపట్టు-నాయుడుపేట జాతీయ రహదారిపై రాజస్థాన్ రాష్ట్రం చందోలి జిల్లా దూల్పూర్ గ్రామానికి చెందిన అసుద్దిన్ (55) అనే లారీ డ్రైవర్ తన లారీని ఆపి టైర్లలోని గాలి తనిఖీ చేస్తుండగా వేగంగా వెళుతున్న బులోరా వాహనం వెనుకనుండి ఢీకొట్టింది. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడ్డాడు. ఇతనితోపాటు బోలోరో డ్రైవర్ బాలాజీ కి సైతం గాయాలయ్యాయి. ప్రమాద సమాచారం అందుకున్న పాకాల పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ఆసూద్దీన్‌ని అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యంలో మ ృతి చెందాడు. గాయపడ్డ బొలోరో వాహన డ్రైవర్ బాలాజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ సంఘటనపై పాకాల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కంటైనర్ ఢీకొని హెూంగార్డుకు తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-వి.కోట: మండల కేంద్రమైన వి. కోట లోని వైఎస్ఆర్ సర్కిల్ లో ఆదివారం వేకువ జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో పట్టణంలోని సాయిగార్డెన్లో కాపురం ఉంటున్న మునేగౌడ అనే హెూమ్ గార్డు తలకు తీవ్ర గాయాలు కాగా అపస్మారక స్థితిలో వెళ్లాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు క్షతగాత్రుణ్ణి కుప్పం పిఇఎస్ తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో బెంగళూరు లోని మణిపాల్ కు తరలించారు. పలమనేరులో కార్డెన్ సెర్చ్‌లో పాల్గొనేందుకు ఉదయం 4.15 గంటల సమయంలో వైయస్సార్ సర్కిల్‌లో బస్సుకోసం వేచిఉండగా కుప్పం నుండి పలమనేరు వైపు వెళ్తున్న కంటైనర్ ఢీకొని వెళ్లిపోయింది. సీసీ కెమెరాలు ఫుటేజీని పరిశీలించి వాహనాన్ని గుర్తించినట్లు తెలుస్తోంది. కేసు నమోదు చేసిన సిఐ సోమశేఖర్ రెడ్డి దర్యాప్తు చేపట్టారు.

ఎస్టీ కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ

విశాలాంధ్ర-తడ: తడ మండల పరిధిలోని ఇరకం దీవిలో నివసిస్తున్న 78 ఎస్టి కుటుంబాలకు నిత్యావసర సరుకులను స్థానిక తెలుగుదేశం నాయకులు పంపిణీ చేశారు. స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకుడు జయపాల్ ఆధ్వర్యంలో ద్విత్వ తుఫాన్ కారణంగా ఉపాధి కోల్పోయిన ఎస్టీ కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న 50 కేజీల బియ్యం కందిపప్పు, నూనె, చక్కెర తదితర నిత్యావసర వస్తువులను ఆదివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఫుడ్ కోర్టులు వీధి వ్యాపారస్తులకు మాత్రమే కేటాయించాలి

ఏఐటీయూసీ డిమాండ్

ఫుడ్ కోర్టుల ఏర్పాటుకు సిద్ధమవుతున్న కార్పొరేషన్ అధికారులు

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతిలో ఫుడ్ కోర్టుల ఏర్పాటుకు సిద్ధం చేస్తున్న అధికారులు ఫుడ్ కోర్టులు వీధి వ్యాపారస్తులకు మాత్రమే కేటాయించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కే.రాధాకృష్ణ ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి ఎన్.డి.రవి మాట్లాడుతూ తిరుపతిలో ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న ఈట్ స్ట్రీట్ ఫుడ్ కోర్టులు వేగంగా అడుగులు పడుతుంది ప్రస్తుతం నగరపాలక సంస్థ కార్యాలయం ఎదురుగా ఉన్న అచ్యుత దేవరాయలు మార్గంలో ఈ పనులు చురుగ్గా సాగుతున్నాయి 40 నుంచి 50 స్టాళ్లు ఏర్పాటు చేయనున్నారు 8/16 సైజుగల 12 కంటైనర్లను స్టాల్ గా మార్చునున్నారు. మిగిలినవి శ్రీనివాసన్, ఎస్‌జిఎస్ కాలేజ్, రెస్ట్ చర్చి, యూనివర్సిటీ, లీలామహల్, ఏరియాలలో నిర్దేశించిన ఖాళీ స్థలాన్ని స్టాల్ గా మార్చుకునేందుకు టెండర్ దారులకు కేటాయించనున్నారు రెండు నెలల్లో పూర్తి చేసి ఫుడ్ కోర్ట్ అందుబాటులోకి తీసుకురానున్నట్లు కార్పొరేషన్ వర్గాలు చెబుతున్నాయి. అయితే ఈ స్టాల్ కేటాయింపు గుర్తింపు కార్డులు కలిగిన వీధి వ్యాపారస్తులకు మాత్రమే కేటాయించాలని ఏఐటీయూసీ డిమాండ్. వీధి వ్యాపారస్తుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ శివకుమార్ మాట్లాడుతూ గతంలో కార్పొరేషన్ అధికారులు వీధి వ్యాపారస్తులను తొలగించినప్పుడు స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద 13 రోజులు రిలే నిరాహార దీక్షలు చేపట్టినప్పటికీ ఎమ్మెల్యే సుగుణమ్మ కమిషనర్ హరి కిరణ్ 40 మందికి శ్రీనివాసం వద్ద షాపులు కేటాయించినా గరుడ వారిది పై ఓవర్ రావడంతో వారి జీవనోపాధి దెబ్బతిన్నది. ఈప్పుడు ఆ ప్రదేశంలో ఏర్పాటు జరిగితే మొదటి ప్రాధాన్యత వారి ఇవ్వవలసిందిగా ఏఐటీయూసీగా డిమాండ్ చేస్తున్నాం. 24వ తేదీన మున్సిపల్ కార్యాలయం ముట్టడి కార్యక్రమానికి సంబంధించి కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. కావున వీధి వ్యాపారస్తులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర ఏఐటీయూసీ అధ్యక్షులు కేవై రాజా, బండి చలపతి మహేంద్ర, పద్మనాభ రెడ్డి, బలరాం, శ్రీనివాసులు ముని బాలాజీ, రమేష్, సురేష్, శంకర, అహ్మద్ భాషా, రామచంద్రయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో పల్స్ పోలియో విజయవంతం

జిల్లా కలెక్టర్ సునీల్ కుమార్

విశాలాంధ్ర-చిత్తూరు: పోలియో రహిత సమాజ నిర్మాణానికి అందరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం చిత్తూర్ నగరంలో పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ తో కలిసి చిన్నారికి పోలియో చుక్కలు వేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు లోపు చిన్నారి కి పోలియో డ్రాప్స్ వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేపట్టామని తెలిపారు. పోలియోను పూర్తిగా నిర్మూలించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వాలు ఈ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు ప్రతి ఒక్కరికి పోలియో డ్రాప్స్ వేయదానికి జిల్లాలో రైల్వేస్టేషన్లో బస్టాండ్లో ప్రముఖ పుణ్యక్షేత్రాలు తోపాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సబ్ సెంటర్లతో పాటు ప్రతి గ్రామంలోనూ ప్రత్యేక పోలియో కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ అముద, చూడ చైర్పర్సన్ కటారి హేమలత, నగర కమిషనర్ నరసింహ ప్రసాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ పవిత్రతకు పంగనామాలు పెడుతున్న కూటమి ప్రభుత్వం

- ముంతాజ్ హెూటల్ కాస్త సర్వా హెూటల్ గా మార్పు
- ఆగమేఘాలపై అనుమతులు
- టీటీడీ పాలకమండలి రద్దు చేస్తుంది ప్రభుత్వం అనుమతి ఇస్తుంది
- మధ్యలో ఏం జరిగింది అంటున్న సిపిఐ

విశాలాంధ్ర-తిరుపతి: టీటీడీ ప్రతిష్టకు బంగం కలిగేలా ముంతాజ్ హెూటల్‌కు అనుమతులు ఇచ్చారని టీటీడీ పాలకమండలి ఆ అనుమతులను రద్దు చేసింది కానీ నవంబర్ 11వ తేదీన రాష్ట్ర క్యాబినెట్ సమావేశమై ముంతాజ్ హెూటల్ పేరు సర్వాగా మార్చింది కాబట్టి అనుమతులు ఇవ్వాలని క్యాబినెట్ తీర్మానించింది 13వ తేదీన జీవోను కూడా విడుదల చేసింది డిసెంబర్ 5వ తేదీన రిజిస్ట్రేషన్ చేసింది. ఇంత ఆగమేఘాలపై నిర్ణయాలు తీసుకోవలసిన అవసరం ఏంటని సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు టీటీడీ పాలకమండలి నిర్ణయానికి క్యాబినెట్ నిర్ణయానికి మధ్యన ఏం జరిగిందని ఎంత లావాదేవీలు జరిగాయని. టీటీడీ ప్రతిష్టకు పంగనామాలు పెడుతూ ఫైవ్ స్టార్ హెూటల్ కు అనుమతులు ఇస్తూ రిజిస్ట్రేషన్ కాకముందే ఆ ప్రాంతంలో పనులు చేపట్టడం 100 పడకల ఫైవ్ స్టార్ హెూటల్ కు 20 ఎకరాలు అవసరమా. ఫైవ్ స్టార్ హెూటల్లో ఏం జరుగుతాయి లైసెన్స్ పొంది అసాంఘిక కార్యక్రమాలు జరగటనే కదా ఇక్కడ అలాంటి వాటికి అనుమతులు ఎందుకు ఇస్తున్నారు ఫారెస్ట్ అనుమతులు లేకుండా ఎర్రచందనం ఎలా తరలిస్తున్నారు వర్క్ ఆర్డర్ లేకుండా పనులు ఎలా చేస్తున్నారు. పర్యవేక్షణ చేయవలసిన అధికారులు ఎందుకు నిద్రపోతున్నారు వీటన్నింటిని చూస్తుంటే పెద్ద మొత్తంలో అవినీతి జరిగిందని టీటీడీ ప్రతిష్టకు భంగం కలుగుతోందని ఒబెరాయ్ హెూటల్ కు రెండు వేల కోట్ల రూపాయల విలువ కలిగిన భూమి ప్రభుత్వ విలువ ప్రకారం 460 కోట్ల రూపాయలు. ఒక్క శాతం లీజు చెల్లించాల్సి వచ్చిన కోట్ల రూపాయల డబ్బులు చెల్లించాలి ఆ లీజులు సైతం రద్దు చేయడం చూస్తుంటే భారీ మొత్తంలో అవినీతి జరిగిందని స్పష్టం అవుతున్నది ఒబెరాయ్ హెూటల్ వల్ల టీటీడీ కానీ యాత్రికులు గానీ ఏ రకమైన లాభం జరుగుతుందో చెప్పాలని టీటీడీ బోర్డు సభ్యులు స్పందించకపోవడం టిటిడి పాలకమం. రాష ఈ నిర్ణయాన్ని కూటమి ప్రభుత్వం క్యాబినెట్ మరోసారి పరిశీలన చేయాలని ఈ తీర్మానంపై టీటీడీ పాలకమండలి అత్యవసర సమావేశం జరిపి నిర్ణయించే రద్దు చేయాలని లేని పక్షంలో తిరుపతిలో పెద్ద ఎత్తున యాత్రికులను ప్రజలను సమీకరించే పోరాటాలకు సిపిఐ సన్నద్ధమవుతుందని దీనిపై రానున్న కాలంలో పెద్ద ఎత్తున పోరాటాలకు శ్రీకారం చుడతామని సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి ఒక ప్రకటనలో తెలిపారు.

'కరెంటోళ్ళ జనబాట'కు ఎపిఎస్పిడిసిఎల్ శ్రీకారం

- 22న ప్రారంభించనున్న ఇంధన శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్
- ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి వెల్లడి

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఎపిఎస్పిడిసిఎల్) మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుడుతోంది. విద్యుత్ వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారమే ధ్యేయంగా ఎపిఎస్పిడిసిఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారు.సంస్థలో ఇటీవల 'డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి' కార్యక్రమాన్ని ప్రారంభించిన అనతికాలంలోనే మరో వినూత్న కార్యక్రమం "కరెంటోళ్ళ జనబాట" ను ప్రారంభించేందుకు ఏర్పాట్లను ముమ్మరం చేశారు. తిరుపతి జిల్లా పాకాల మండలంలోని కృష్ణాపురం గ్రామం వద్ద ఈనెల 22న రాష్ట్ర ఇంధనశాఖామాత్యులు గొట్టిపాటి రవికుమార్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. విద్యుత్ శాఖ ఉద్యోగులు, సిబ్బంది వినియోగదారులతో మమేకమై, విద్యుత్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు వీలుగా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. విద్యుత్ శాఖలో కింది స్థాయి ఉద్యోగుల నుంచి ఉన్నతస్థాయి అధికారుల వరకు ప్రతి మంగళవారం, శుక్రవారం నిర్దేశిత గ్రామాల్లో పర్యటిస్తూ,అక్కడి విద్యుత్ సమస్యలను స్వయంగా తెలుసుకుంటూ, వాటిని పరిష్కరించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది ఆయా గ్రామాల్లో 11కెవి లైన్లు, ఎల్ లైన్లు, వ్యవసాయ విద్యుత్ లైన్లను తనిఖీ చేస్తారు. లైన్లపై చెట్ల కొమ్మలు తగిలే ప్రాంతాల్లో కొమ్మల తొలగింపు, కూలిపోయే స్థితిలోవున్న విద్యుత్ స్తంభాల మార్పు, వ్రేలాడే విద్యుత్ తీగలను సరిచేయడం తదితర చర్యల ద్వారా వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా చేసేందుకు అవకాశం వుంటుంది. అంతే కాకుండా క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యలను గుర్తించడంతో పాటు విద్యుత్ చౌర్యాన్ని అరికట్టేందుకు కూడా ఈ కార్యక్రమం దోహదపడుతుంది. తిరుపతి జిల్లా పాకాల మండలం మొగరాల గ్రామంలో రూ. 4.50 కోట్ల వ్యయంతో ఎపిఎస్పిడిసిఎల్ నిర్మించిన 33/11కెవి సబ్-స్టేషన్ ను ఈనెల 22వతేదీన రాష్ట్ర ఇంధనశాఖామాత్యులు గొట్టిపాటి రవికుమార్ ప్రారంభించనున్నారు. ఈ సబ్-స్టేషన్ ద్వారా మొగరాల పరిసర గ్రామాల్లో నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్తును సరఫరా చేసేందుకు అవకాశం ఏర్పడింది. ఎపిఎస్పిడిసిఎల్ పరిధిలో వివిధ హెూదాల్లో విధులు నిర్వహిస్తూ మృతి చెందిన ఉద్యోగుల కుటుంబాల్లో 50 మందికి కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగ అవకాశాలను కల్పించనున్నారు. ఈనెల 22వ తేదీన ఎపిఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో జరిగే కార్యక్రమం ద్వారా రాష్ట్ర ఇంధన శాఖామాత్యులు గొట్టిపాటి రవికుమార్ చేతులమీదుగా వారికి నియామక పత్రాలను అందజేయనున్నారు.

పుట్టగొడుగులతో మహిళలకు లాభదాయకం

చాంబర్ ఆఫ్ కామర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కెవి చౌదరి

విశాలాంధ్ర-తిరుపతి: పుట్టగొడుగులతో లాభదాయక ఆదాయాన్ని మహిళలు పొందవచ్చని ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కెవి చౌదరి తెలిపారు. ఆదివారం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో, జెసిఐ ఒడిసి, పద్మావతి మహిళా సంఘం సహకారంతో సంచిత ప్రాజెక్టు పేరుతో శెట్టిపల్లి వద్ద శబరి మహిళా వృద్ధాశ్రమంలో మహిళా సభ్యులకు శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టగొడుగులతో మహిళలు వారి ఇంటి వద్ద సొంతంగా తయారీ చేయడమే కాకుండా లాభదాయక ఆదాయం ఉంటుందని తెలిపారు. మహిళలు ఉపాధి లేక ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని, పుట్టగొడుగులతో జీవనోపాధులు పెంపొందించుకోవచ్చు అని అన్నారు. ప్రస్తుతం పోటీ ప్రపంచంలో అనేక హెూటల్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, స్టార్ హెూటల్లు ఎక్కడ చూసినా పుట్టగొడుగుల సంబంధించిన ఆహారాన్ని ప్రజలు ఎక్కువగా వినియోగిస్తున్నారని ఇది ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. చాంబర్ ఆఫ్ కామర్స్ స్టేట్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ రజిత రెడ్డి మాట్లాడుతూ పుట్టగొడుగులు అనేక రకాలు ఉన్నాయని తాము ఆయిస్టర్ రకం పుట్టగొడుగులు గురించి శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. ఈ శిక్షణా కార్యక్రమం 21 రోజులు పాటు మహిళలకు అందిస్తామని, ఆ తర్వాత వారు పుట్టగొడుగులు పెంపకం చేసుకొని వాటిని వ్యాపారం ఎలా చేయాలో ఈ శిక్షణ తరగతులు నేర్పిస్తామన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభదాయక ఆదాయం ఉంటుందన్నారు. పుట్టగొడుగులు వ్యాపారం చేసుకునే వారికి బ్యాంకు రుణాలు కూడా అందించేలా కృషి చేస్తామన్నారు. ఇందులో 100 మందికి శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు తిరుపతి తో పాటు రాయలసీమ జిల్లాలో మహిళా సభ్యులకు పుట్టగొడుగులు పెంపకం పై శిక్షణ ఇస్తామని వెల్లడించారు. ప్రస్తుతం విజయవాడ కర్నూలు నుంచి పుట్టగొడుగులు తీసుకుని ఇక్కడ వ్యాపారం చేస్తున్నారని తాము ఇస్తున్న శిక్షణ అనంతరం తిరుపతి నుంచి పుట్టగొడుగులు తయారు చేసే అందిస్తామని పేర్కొన్నారు. ఈ శిక్షణకు అమరావతి నుంచి అగ్రికల్చర్ సీనియర్ శాస్త్రవేత్త ఎం రవీంద్రారెడ్డి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెసిఐ తిరుపతి అధ్యక్షులు ముని లక్ష్మి తో పాటు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

పోలియో రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

విశాలాంధ్ర-చంద్రగిరి: పోలియో రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దటమే కూటమి ప్రభుత్వాలు చేయమని శాసనసభ్యులు పులివర్తి నాని అన్నారు. చంద్రగిరి మండలం ఎ.రంగంపేట సచివాలయంలో పల్స్ పోలియో కార్యక్రమంలో ఎంఎల్ఏ పులివర్తినాని పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన పులివర్తి నానికి స్థానిక కూటమి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. స్థానిక నాయకులతో కలిసి నాని పిల్లలకి పోలియో చుక్కలు వేసారు. కూటమి నాయకులు ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించి ప్రతి చిన్న పిల్లవాడికి పోలియో చుక్కలు వేసేలా చూడాలన్నారు. 21 న పోలియో చుక్కలు వేసుకోలేని పిల్లలు 22,23 వ తేదీలలో వేసుకొనే వెసులుబాటు ఉంది దానిని సద్వినియోగం చేసుకోండన్నారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పల్స్ పోలియో

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని డిఎస్ఆర్ కమ్యూనిటీ హాలు, ఆర్టీసీ, రైల్వే స్టేషన్ మరియు టవర్ క్లాక్ సెంటర్స్ నందు రోటరీ క్లబ్ గూడూరు సెంటర్లలో పల్స్ పోలియో వ్యాక్సినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న 30 మంది సిబ్బందికి భోజన సదపాయం ఏర్పాటు చేయటం జరిగిందని క్లబ్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని 1995లో రోటరీ ఇంటర్నేషనల్ ప్రపంచ వ్యాప్తంగా ప్రారంభించిందని, అప్పటినుండి రోటరీ సహకారంతో ఈ కార్యక్రమం దిగ్విజయంగా జరుపుతూ పోలియో మహమ్మారిని సంపూర్ణంగా పారదోలినట్లు తెలిపారు. అయినప్పటికీ ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తూ పోలియో రహిత ప్రపంచంగా తీర్చిదిద్దాలి అనే ధ్యేయంతో రోటరీ ఇంటర్నేషనల్ పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ సభ్యులు డాక్టర్ శ్యామసుందరరావు (మయూరి శ్యామ్ యాదవ్), డాక్టర్ ఎస్వి నాగేంద్ర ప్రసాద్, హరిప్రసాద్, శ్రీధర్ రెడ్డి, హనుమంతరావు, సురేష్, బలరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిండు జీవితానికి రెండు చుక్కలు

రేణిగుంటలో పల్స్ పోలియో కార్యక్రమం

విశాలాంధ్ర-రేణిగుంట: రేణిగుంట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ చక్రపాణి సూచనలతో హెల్త్ సూపర్వైజర్ కామరాజు సిబ్బందితో కలిసి ఆదివారం పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని రైల్వే స్టేషన్, ఆర్టీసీ బస్టాండ్, విమానాశ్రయం లతోపాటు మొత్తం 39 పోలియో చుక్కల కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఐదేళ్ల లోపు పిల్లలు తప్పక పోలియో చుక్కలు వేసుకోవాలని తెలిపారు.పోలియో చుక్కలు అందరికీ అందేలా మొబైల్ బూత్ లను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలియో చుక్కలు వేసుకోలేని పిల్లలకు ఈనెల 22, 23 తేదీలలో వైద్య ఆరోగ్య సిబ్బంది ద్వారా ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. టిడిపి నాయకులు పల్స్ పోలియో చుక్కల కేంద్రాలను పరిశీలిస్తూ 100 శాతం జరిగేలా తమ వంతు కృషి చేస్తున్నారు.

పోలియో నుండి పిల్లలను కాపాడుకోండి: సర్పంచ్ నీలావతి

విశాలాంధ్ర-గంగాధరనెల్లూరు: పిల్లల్ని అంగవైకల్యం నుండి కాపాడు కోవాలని కలిజవేడు సర్పంచ్ నీలావతి పిలుపు నిచ్చారు. ఈరోజు భారతదేశ వ్యాప్తంగా పోలియో చుక్కల కార్యక్రమం జరుగుతున్న దని అందులో భాగంగా కలిజవేడు పంచాయతీలో కూడా పల్స్ పోలియో చుక్కలు వేస్తున్నామని ఆమె తెలిపారు. ఐదు సంవత్సరాలలోపు పిల్లలు ఉన్న ప్రతి ఒక్కరికి పోలియో చుక్కలు తప్పకుండా వేసుకోవాలని వారిని పోలియో బారిన పడకుండా కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు సచివాలయ ఏఎన్ఎం మాధవి, ఆశ వర్కర్లు ఈశ్వరి బుజ్జమ్మ పాల్గొన్నారు.

అట్టహాసంగా జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-గంగాధరనెల్లూరు: మండల కేంద్రంలో అంగరంగ వైభవంగా వైఎస్ జగన్ అన్న జన్మదిన వేడుకలు ఆదివారం ఆంధ్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి నవరత్నాల రూపశిల్పి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా మండల అధ్యక్షులు కేఆర్ వెంకటరెడ్డి , ఎంపీపీ అనిత ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త కృపా లక్ష్మి హాజరై జగనన్న 53వ జన్మదిన సందర్భంగా 53 కేజీల భారీ కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. దాదాపు 800 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేతలు వెంకటరెడ్డి, అనిత రెడ్డి, గుణశేఖర్ రెడ్డి, చిన్నమ రెడ్డి, వైస్ ఎంపీపీ హరిబాబు, వీరక నెల్లూరు కోదండన్, ఏకాంబరం, ఆంబోదరపల్లి బాబురెడ్డి, ఎట్టేరి కృష్ణారెడ్డి, చిట్టిబాబు, వేలు మొదలియార్, తిరువీధి కుప్పం వెంకటేశ్ రెడ్డి గోవిందరెడ్డి, పాపిరెడ్డిపల్లి వెంకటేష్ రెడ్డి, వేలుకూరు కుట్టి, గోవర్ధన్ రెడ్డి, రఘుపతి రెడ్డి, హరి ప్రసాద్ రెడ్డి, పెద్దిరెడ్డి, లోకేష్ రెడ్డి, బూత్ కన్వీనర్ వెంకటేష్ రెడ్డి, కాలేపల్లి హరీష్ రెడ్డి, హేమ శేఖర్ రెడ్డి, పుష్ప రాజ్, మోసెస్, వింజం గోవిందన్, బాలగంగానపల్లి గోవిందయ్య, అలీ షేర్ ఖాన్, ఇర్ఫాన్, శేఖర్, సుధాకర్ రెడ్డి, బాలాజీ రెడ్డి, ముష్టిపల్లి వెంకటేష్, మునస్వామి రెడ్డి, అయ్యప్ప రెడ్డి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

అక్షయ క్షేత్రంలో అట్టహాసంగా జగనన్న జన్మదిన సంబరాలు

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, పేదల సన్నిధి, పేద విద్యార్థుల పాలిట విద్యా పెన్నిధి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను అక్షయ క్షేత్రం నందు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వైఎస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బి.ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న పేదల హృదయాల్లో నిలిచిన ప్రజా నాయకుడని, విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎన్నో విప్లవాత్మక పథకాలను ప్రవేశపెట్టిన గొప్ప నాయకుడని కొనియాడారు. అక్షయ క్షేత్రంలో కేక్ కట్ చేసి, వృద్ధులు,దివ్యాంగులకు పండ్లు, మిఠాయిలు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షుడు చెంగల్ రెడ్డి, తిరుపతి రూరల్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు గూడూరు రఫీ మాట్లాడుతూ.. గత ఐదేళ్ల పాలనలో జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన వంటి పథకాల ద్వారా విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. చంద్రగిరి మండల విద్యార్థి విభాగం అధ్యక్షుడు వినోద్ కుమార్, రామచంద్రాపురం మండల విద్యార్థి విభాగం అధ్యక్షుడు యశ్వంత్ రెడ్డి మాట్లాడుతూ.. నవరత్నాల ద్వారా రైతులు, కార్మికులు, పేద, బడుగు, బలహీన వర్గాలకు విశేష మేలు జరిగిందని తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ.. అతి చిన్న వయసులోనే ప్రజల అభిమాన నాయకుడిగా ఎదగడం జగనన్న ప్రత్యేకత అని, ఆయన పరిపాలన విధానం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ సెంథిల్ కుమార్‌తో పాటు విద్యార్థి సంఘ నాయకులు మనీ, వెంకటేష్, వెంకటరామిరెడ్డి, భార్గవ్, తేజ రెడ్డి, చందు, రామ్, జగదీష్, కిరణ్, మధు, భూపాల్, శ్రీనివాసులు, రామకృష్ణ, విజయ్, ప్రశాంత్, నాగ వెంకటేష్, సాహిల్, నబి, నితీష్, ముజఫర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

రెండుచుక్కలు జీవితాన్ని మార్చేస్తుంది

విశాలాంధ్ర-దక్కిలి: రెండుచుక్కలు మీ జీవితంను మార్చేస్తుందని వైద్యాధి కారిణి బిందు మాధవి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని అన్ని గ్రామాల్లో పోలియో చుక్కలు కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ఆమే మాట్లాడుతూ ఇప్పటి వరకు 90 శాతం పోలియో చుక్కలు వేయడం జరిందన్నారు. ఇక కురుగొండ సొసైటీ చైర్మన్ డాక్టర్ దారా అంకయ్య, టిడిపి సీనియర్ నాయకులు ప్రసాద్ నాయుడు బీసీ సెల్ ఉపాధ్యక్షుడు పాడి వెంకటసుబ్బయ్య, మండల ఉపాధ్యక్షుడు దువ్వూరు శ్రీనివాసరెడ్డి, సురేష్ రాజు, ఈశ్వర రాజు, పాల్గొని చిన్నారుల కి పోలియో చుక్కలు వేసి, కార్యక్రమం ను విజయవంతంగా అందరికీ పూర్తి చేయాలని వైద్య సిబ్బంది, ఐసిడిసి సిబ్బందికి తెలియాజేశారు.

బిల్డింగ్ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య

విశాలాంధ్ర-నగరి: నగరి మండలం వెల్డింగ్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ 17 మందితో ఎన్నిక ఆదివారం నగరి లో పనిచేయు వెల్డింగ్ కార్మికుల సమావేశం సిపిఐ పార్టీ కార్యాలయం ఆవరణం నందు జరిగింది. ఈ సమావేశానికి వెల్డింగ్ వర్కర్స్ నాయకులు దాము అధ్యక్ష తన విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య మాట్లాడుతూ ఈరోజు గృహ నిర్మాణంలో కానీ పరిశ్రమల నిర్మాణంలో ప్రతి పనిలోనూ వెల్డింగ్ కార్మికులు ప్రధాన భూమిక పోషిస్తున్నారు. ఈ రంగంలో పనిచేయు కార్మికులకు కొంతకాలానికి ఆరోగ్యపరంగా అనేక ఇబ్బంది పడుతున్నారు. వీరికి ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం లేదు ఈ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని వీరికి బిల్డింగ్ సంక్షేమ బోర్డు లో సభ్యులుగా చేర్చి లేబర్ డిపార్ట్మెంట్ వారు గుర్తింపు కార్డులు ఇచ్చి కార్మికుల ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పని పైన కార్మికులు గృహాలు సుందరీకరణలో వారి యొక్క నైపుణ్యతతో కీలక పాత్ర పోషిస్తున్నారు కార్మికులకు ఐక్యతతో కలిసి నడవాలని పిలుపునిచ్చారు. నిరంతరం కార్మికుల సంక్షేమం కోసం యూనియన్ పని చేస్తుంది అని పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది . వెల్డింగ్ వర్షం వర్కర్స్ నూతన కమిటీ జరిగింది.అధ్యక్షులు వినోద్ కార్యదర్శి గా సురేష్ కోశాధికారిగా విజయ్. ఉపాధ్యక్షులు గా మస్తాన్ అరుణగిరి రాజా, సహాయ కార్యదర్శి లుగా దనపాల్ యుసప్ కమిటీ సభ్యులు దాము ఆనంద్ క్రాంతి రాఘవ మొత్తం 17 మంది తో నూతన కమిటీ ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి వేలన్ ఎఐటియుసి నాయకులు భాష ధనుష్ వెల్డింగ్ కార్మికులు పాల్గొన్నారు.

అంగవైకల్యాన్ని నిర్మూలిద్దాం

సింగల్ విండో చైర్మన్ భాస్కర్ యాదవ్

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: అంగవైకల్య నిర్మూలనకు పల్స్ పోలియో తోనే సాధ్యం అంటూ సింగిల్ విండో చైర్మన్ వేంపల్లి భాస్కర్ యాదవ్ అన్నారు. మండలంలో ఆదివారం వాడవాడలా పల్స్ పోలియో కార్యక్రమం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది నిర్వహించారు. ఇందులో భాగంగా ఏఎంసీ చైర్మన్ జ్యోతి సుధాకర నాయుడు మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో పోలియో చుక్కలు వేశారు. గాజుల పెళ్లూరు గ్రామం లో సింగిల్ విండో చైర్మన్ వేంపల్లి భాస్కర్ యాదవ్ గిరిజన కాలనీలో చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. బుచ్చినాయుడు కండ్రిగ మండలంలో 30 పోలియో కేంద్రాల ద్వారా మండలంలోని గ్రామాలలో పోలియో కేంద్రంలోని ఏర్పాటు చేసి పుట్టిన బిడ్డ నుండి 5 సంవత్సరంలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయడమైనది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మురళీధర్ రెడ్డి, ఉదయ్ కుమార్, సిహెచ్ఓ వెంకటేశ్వర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు. బిఎన్ కండ్రిగ ఉపసర్పంచ్ కెఎం రాజా, శిశు సంక్షేమ శాఖ, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, మండల అధికారులు పాల్గొన్నారు.

పల్స్ పోలియో కేంద్రాలు ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-వరదయ్యపాలెం: తిరుపతిజిల్లా డిపిఎంఓడాక్టర్ చక్ర ప్రకాశ్ రెడ్డి ఆదివారం పల్స్ పోలియో సందర్భంగా కెవిబిపురం బిఎన్ కండిగ వరదయ్యపాలెం మండలాల్లో పర్యటించారు. ఇందు లో భాగంగా ఆయన వరదయ్య పాలెం మండలం పెద్ద పాండూరు పల్స్ పోలియో కేంద్రాన్ని సందర్శించారు. ఓ చిన్నారికి ఆయన పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవీబి పురం, బిఎన్ కండిగ, వరదయ్యపాలెం మండలాలలోని పీహెచ్సీలలో రికార్డులను తనిఖీ చేసినట్లు ఆయన తెలిపారు. పల్స్ పోలియో చుక్కలు వేసుకోకుండా తప్పిపోయిన వారికి 22, 23 తేదీలలో ఆరోగ్య సిబ్బంది ఇంటి వద్దకు వచ్చి టీకాలు వేస్తారని తెలిపారు. ఐదేళ్ల లోపు వయసు ఉన్నవారు తప్పక పోలియో చుక్కలు వేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, చిన్న పాండురు డాక్టర్ పవన్ కుమార్, శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న శ్రీసిటీ ఎస్సై ప్రియాంక

విశాలాంధ్ర-వరదయ్యపాలెం: రాచకండ్రిగ గ్రామంలో ప్రారంభమైన పల్స్ పోలియో కార్యక్రమం రాచకండ్రిగలో ప్రత్యేక బూత్ ఏర్పాటుకు ముఖ్య అతిధిగా విచ్చేసిన శ్రీసిటీ హైటెక్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ప్రియాంక పల్స్ పోలియో కార్యక్రమన్ని దగ్గరుండి పరివేక్షిస్తూ చిన్నపిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయించారు. తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం రాచకండ్రిగ గ్రామంలోని చిన్నారుల తల్లిదండ్రులు పిల్లలందకరికి పోలియో చుక్కలు వేయించాలని ఎస్ఐ ప్రియాంక తెలిపారు. ఈ సందర్భంగా వేనాటి కిషోర్ మాట్లాడుతూ రాచకండ్రిగలో పల్స్ పోలియో కార్యక్రమానికి అధికారులు నోడల్ ఆఫీసర్ పావనకుమారి అన్ని ఏర్పాట్లు చేశారని రాచకండ్రిగ గ్రామం యూత్ లీడర్ వేనాటి కిషోర్ తెలిపారు. ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కల్ని తప్పకుండా వేయించాలని, కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని అన్ని రాష్ట్రాల్లో అధికారులు నిర్వహిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో 5 ఏళ్ల లోపు 54,07,663 మంది పిల్లలు ఉన్నారని... వీరి కోసం 38,267 బూత్‌లలో పోలియో చుక్కలు వేసేందుకు అధికారులు ఏర్పాటు చేసినట్టుగా చెప్పారు. ఇందుకోసం 61,26,120 డోస్‌లను రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు పంపించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశవర్కర్ వాణి, లక్ష్మి రాచకండ్రిగ గ్రామస్థులు పాల్గొన్నారు.

కాటప్పగారిపల్లిలో ఘనంగా పల్స్ పోలియో

విశాలాంధ్ర-బంగారుపాళ్యం: బంగారుపాళ్యం మండలం కాటప్పగారిపల్లి గ్రామ పంచాయతీలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. పంచాయతీ టీడీపీ అధ్యక్షులు ఎం.హరి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం క్షేత్రస్థాయిలో ఉత్సాహంగా సాగింది. వివరాల్లోకి వెళ్తే కాటప్పగారిపల్లిలో దేవని ఆధ్వర్యంలో, ఎద్దులవారిపల్లిలో బూత్ ఇంచార్జ్ హేమచంద్ర ఆధ్వర్యంలో 0 నుండి 5 ఏళ్ల లోపు వయస్సు గల చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించారు. "రెండు చుక్కలు - నిండు జీవితానికి నూరేళ్లు" అనే సంకల్పంతో నాయకులు స్వయంగా ఉండి పిల్లలకు పోలియో చుక్కలు వేయించి, తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సరిత, అంగన్‌వాడీ కార్యకర్తలు రత్నమ్మ, విశ్రాంతి పాల్గొన్నారు. అలాగే గ్రామ ప్రజలకు నిరంతరం వైద్య సేవలు అందించే ఆశా కార్యకర్తలు వాణిశ్రీ, వెంకటేశ్వరి తమ సేవలందించారు. చిన్నారుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ.. తమకు సేవా కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం కల్పించిన మండల పార్టీ అధ్యక్షులు ధరణి, పంచాయతీ అధ్యక్షులు హరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

పోలియో రహిత రాష్ట్రమే ప్రభుత్వ లక్ష్యం: మట్టం శ్రావణి రెడ్డి

విశాలాంధ్ర-గూడూరు: ఆంధ్రప్రదేశ్ ను శాశ్వత పోలియో రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన పల్స్ పోలియో కార్యక్రమంను, గూడూరు నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు, గూడూరు అర్బన్ పరిధిలోని చెన్నూరు తూర్పువీధి నందు ఉన్న అంగన్వాడి కేంద్రంలో తిరుపతి పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని స్వయంగా చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు. ఈ కార్యక్రమంలో మట్టం శ్రావణి రెడ్డి మాట్లాడుతూ... చిన్నారుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఐదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలను వేసే కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. అనంతరం ఆమె ఇంటింటికి తిరిగి పల్స్ పోలియోపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించి ప్రతి చిన్నారికి తప్పిపోకుండా పోలియో చుక్కలను వేయించడం జరిగింది. అదేవిధంగా పోలియో వంటి ప్రాణాంతక వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలంటే పల్స్ పోలియో కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రతి తల్లిదండ్రులు తప్పనిసరిగా ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించుకునేలా చూడాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇందుకూరు శ్రీకాంత్ రెడ్డి, మాజీ చేనేత సొసైటీ అధ్యక్షుడు కటికాల శ్రీనివాసులు, మండల కార్యదర్శి అల్లం కృష్ణయ్య, నియోజకవర్గ సభ్యురాలు చెన్నూరు. అంకమ్మ, శ్రీనివాసులు, మహేష్, చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ జ్యోతి, ఏఎన్ఎం విజయలక్ష్మి, దయామని, సుబ్బరత్నమ్మ, ఉష, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల్లో మార్పు మొదలైంది: నేదురుమల్లి

విశాలాంధ్ర-వెంకటగిరి: కూటమి బూటకపు హామీలతో మోసపోయామని ఏడాదన్నరలోని గుర్తించిన ప్రజల్లో మార్పు మొదలైంది. 2027లో రానున్న జమిలి ఎన్నికల్లో మళ్లీ వైయస్ జగన్ ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ప్రజలు పట్టుదలతో ఉన్నారు జగనన్న జన్మదినాన ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహించాం వెంకటగిరిలో 118 మంది రక్తదానం, అనాధ బాలికలకు దుప్పట్లో పుస్తకాలు పంపిణీ, అన్నదానం వెంకటగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి వెల్లడి జననేత, సంక్షేమ రథసారధి జగన్ జన్మదిన వేడుకలో ప్రజలకు ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాలు చేశాం, వెంకటగిరి నియోజకవర్గంలో యువ నాయకులు యోగి ఆధ్వర్యంలో జరిగిన రక్తదాన శిబిరంలో 118 మంది రక్తదానం, నాగేంద్ర ఆధ్వర్యంలో అనాధ బాలికలకు దుప్పట్లు పుస్తకాల పంపిణీ, అన్నదాన కార్యక్రమం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉంది. వైయస్ జగన్ నిండు నూరేళ్లు ఆనందంగా ఉండాలనీ, ఆయన మళ్ళీ అధికారంలోకి రావాలని ప్రజలు మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు. నియోజకవర్గ వైఎస్ఆర్సిపి పరిశీలకురాలు కోడూరు కల్పలత మాట్లాడుతూ మాజీ సీఎం వైఎస్ జగన్ యువతకు ఆదర్శనీయుడనీ తెలిపారు.

ఘనంగా తిరుపతి జిల్లా రచయితల సంఘం వార్షికోత్సవం

నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక

విశాలాంధ్ర-తిరుపతి: సాహిత్యం ప్రభావిత శక్తి అని, మనిషిలోని మానసిక రుగ్మతలను దూరం చేసి సమాజానికి దిశా నిర్దేశం చేసేది సాహిత్యమేనని ప్రముఖ వైద్యులు, రచయిత్రి డా. కె.రామలక్ష్మమ్మ అన్నారు. ఆదివారం ఉదయం తిరుపతి జిల్లా రచయితల సంఘం ద్వితీయ వార్షికోత్సవం తిరుపతి నగరంలోని రాస్ భవనంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ఆత్మీయ అతిథిగా హాజరైన రచయిత్రి తుమ్మపూడి భారతి మాట్లాడుతూ విద్యార్థుల్లో సాహిత్య చైతన్యం తీసుకునిరావడం పట్ల రచయితల సంఘాలు దృష్టి సారించాలన్నారు. ప్రధాన వక్త బురుజుకోట మునస్వామి మాట్లాడుతూ మన పూర్వీకులు మనకు అందించిన తెలుగు భాషా సంపదను కాపాడి భావితరాలకు అందజేయాలన్నారు. ఆంగ్లేయులు ఇంకా ఇతర దేశస్థులు సైతం తెలుగు భాషా వికాసానికి చేసిన అనన్య మైన కృషిని గుర్తించి తెలుగు ప్రజలు స్ఫూర్తి పొందాలన్నారు. అనంతరం గార్లపాటి దామోదర నాయుడు, సాకం నాగరాజ 2026 - 27 వ టర్మ్ కు ఏకగ్రీవంగా ఎంపికైన కార్యవర్గాన్ని ప్రకటించారు.నూతన కార్యవర్గం అధ్యక్షులు : తోట వెంకటేశ్వర్లు కార్యదర్శి : మన్నవ గంగాధర ప్రసాద్, కోశాధికారిగా వాకా ప్రసాద్, ఉపాధ్యక్షులు : నాదెండ్ల శ్రీమన్నారాయణ,డి.మస్తానమ్మ, చెన్నకేశవులు నాయుడు, సంయుక్త కార్యదర్శులు: యువశ్రీ మురళి, రొద్దా సురేంద్ర, పేరూరు బాలసుబ్రమణ్యం కార్యవర్గ సభ్యులు: ఆర్. సి. కె. రాజు, నెమిలేటి కిట్టన్న, తమటం రామచంద్రారెడ్డి, వి.కృష్ణవేణి, రమేష్, అరవ జయపాల్, విశ్వనాథ్ రెడ్డి తదితరులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వందేళ్లకు పైగా వున్న మన ఉమ్మడి చిత్తూరు జిల్లా సాహిత్య వారసత్వాన్ని కొంసాగించడానికి నూతన కార్యవర్గం కృషి చేస్తుందని అధ్యక్ష, కార్యదర్శులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో భూమన్, కుసుమ కుమారి, ఏనుగు అంకమనాయుడు, గాలి గుణశేఖర్, ఉషారాణి, బత్తుల రవి, గొడుగుచింత గోవిందయ్య, ప్రసాద్, గజేంద్ర రెడ్డి, గోవిందయ్య, బాదుల్లా,హరీష్, తదితరులు పాల్గొన్నారు.

రేపు కలెక్టరేట్‌లో క్రిస్మస్ హైటీ

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలో 2025 సంవత్సరానికి సంబంధించిన 'క్రిస్మస్ హైటీ ప్రోగ్రాం' ను ఈ నెల 23 (మంగళవారం) రేపు తిరుపతి కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సాయంత్రం 4.00 గంటలకు నిర్వహించనున్నట్లు తిరుపతి జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కె.చిన్నారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం తిరుపతి జిల్లా కలెక్టర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని ఆయన పేర్కొన్నారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో చర్చి ఉపాసకులు, క్రైస్తవ సోదర, సోదరీమణులు, విద్యార్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయవల సిందిగా ఆయన ఆ ప్రకటనలో కోరారు.

అమ్మవారి సేవలో హిమాచల్ గవర్నర్

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని హిమాచల్ ప్రదేశ్ గవర్నర్, మహిళా గవర్నర్ శివప్రతాప్ శుక్లా కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయం వద్ద వారికి ఆలయ డిప్యూటీ ఈఓ హరేంద్రనాథ్, ఎఈఓ దేవరాజులు, ఏవీఎస్ఓ రాధాకృష్ణమూర్తి, సూపరింటెండెంట్లు ముని చంగల్రాయులు, సురేష్, రమేష్ ఇన్స్పెక్టర్లు ప్రసాద్, చలపతి, సుబ్బరాయుడు, సుభాస్కర్ నాయుడు, ఆలయ అర్చకులు ఆలయ మర్యాదల తో స్వాగతం పలికి, దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న వారికి ఆలయ అధికారులు అమ్మవారి వస్త్రం, తీర్థప్రసాదాలను అందజేశారు.

డాక్టర్ సుధారాణి ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-గంగవరం: మండల పరిధిలోని మేలుమాయి గ్రామంలో ఆదివారం జరిగిన పల్స్ పోలియో కేంద్రమును జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ సుధారాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కేంద్రంలో ఇప్పటివరకు ఎంతమంది పిల్లలకు పోలియో చుక్కలు వేసినది ఆన్లైన్లో తనిఖీ చేసి తెలుసుకున్నారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 3524 మంది పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని సూచించారు అలాగే 22 23వ తేదీలలో ప్రతి ఒక్క గృహమును సందర్శించి తప్పిపోయిన పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని ఆదేశాలు జారీ చేశారు వీరి వెంట జిల్లా వైద్య బృందం మరియు మండల ప్రధాన వైద్యులు డాక్టర్ జె శ్రీనివాసులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పేకాట స్థావరాలపై శ్రీసిటీ పోలీసులు దాడులు

విశాలాంధ్ర-వరదయ్యపాలెం: తిరుపతి జిల్లా చిన్నపాండూరు వడ్డిపాళెం వద్ద ఆదివారం శ్రీసిటీ ఎస్ఐ తరుణ్ ఆధ్వర్యంలో ఎస్ఐ ప్రియాంక, సిబ్బంది తో కలిసి పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఏడుమంది పేకాటరాయుళ్ళను అదుపులోకి తీసుకుని, రూ.4,500 స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ తరుణ్ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు. రహస్య సమాచారం ఆధారంగా పేకాట స్థావరాలపై దాడులను చేపట్టడం జరిగిందన్నారు. పేకాట రాయుళ్ళపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరుగుతుందని అన్నారు. అలాగే ఎస్ఐ ప్రియాంకమాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శ్రీసిటీ హైటెక్ పోలీస్టేషన్ పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు.

అన్నప్రసాదాల వితరణకు రూ.10 లక్షల విరాళం

విశాలాంధ్ర-వడమలపేట: అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయం లో అన్నప్రసాదాల వితరణ కోసం హైదరాబాద్ కు చెందిన డా. చైతన్య అర రూ.10 లక్షల విరాళాన్ని ఆదివారం అందజేశారు. ఆలయంలో నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణ కార్యక్రమాల నిమిత్తం ఆలయ ఇన్‌స్పెక్టర్ ఏ. వేణుగోపాల్‌కు దాత డిమాండ్ డ్రాఫ్ట్‌ను అందజేశారు. అనంతరం స్వామివారి దర్శనం చేసుకున్న దాతకు ఆలయ అధికారులు శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి తీర్థప్రసాదాలను అందజేశారు.

విద్యార్థులకు గ్లోబల్ కెరీర్, మానసిక స్థైర్యంపై అవగాహన

ఎఐఎంఎస్ఆర్‌లో యూకే ప్రొఫెసర్లు మార్గదర్శకం

విశాలాంధ్ర-చిత్తూరు: వైద్య విద్యార్థులకు అంతర్జాతీయ అవకాశాలపై దిశానిర్దేశం చేసేందుకు చిత్తూరులోని అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రిసెర్చ్ (ఎఐఎంఎస్ఆర్)లో యునైటెడ్ కింగ్‌డమ్ (యుకె) కు చెందిన విజిటింగ్ ఫ్యాకల్టీతో గెస్ట్ లెక్చర్లు నిర్వహించారు. మొదటి గెస్ట్ లెక్చర్‌ను యూకేకు చెందిన ప్రొఫెసర్ సదాశివ్ సెల్వకుమార్ అందించారు. "యూకేలో కెరీర్ అవకాశాలు" అనే అంశంపై ఆయన ప్రసంగిస్తూ, వైద్య విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్యతో పాటు ఉద్యోగ అవకాశాలు పొందాలంటే అవసరమైన అర్హతలు, శిక్షణ విధానాలు, లైసెన్సింగ్ ప్రక్రియలపై విపులంగా వివరించారు. అంతర్జాతీయ వైద్య రంగంలో పోటీని ఎదుర్కోవాలంటే ముందుగానే స్పష్టమైన లక్ష్యంతో ప్రణాళిక రూపొందించుకోవడం అవసరమని, అకడమిక్ నైపుణ్యాలతో పాటు ప్రొఫెషనల్ నైతిక విలువలను కూడా పెంపొందించుకోవాలని సూచించారు.అనంతరం జరిగిన రెండో గెస్ట్ లెక్చర్‌లో యూకేకు చెందిన ప్రొఫెసర్ గీతా శెట్టి "ది స్పిరిట్ ఆఫ్ రిజిలియన్స్" అనే అంశంపై ప్రసంగించారు. వ్యక్తిగత జీవితంలోనే కాకుండా వైద్య వృత్తిలో ఎదురయ్యే ఒత్తిడి, సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనే సామర్థ్యం, మానసిక స్థైర్యం ఎంత కీలకమో ఆమె వివరించారు. తన జీవితంలో ఎదురైన అత్యంత క్లిష్ట పరిస్థితులను ఉదాహరణలతో వివరిస్తూ, వైద్య రంగంలో సేవలందించే వారు భావోద్వేగ సమతుల్యతను నిలుపుకోవడం, ఒత్తిడిని సమర్థవంతంగా నిర్వహించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా ఆత్మవిశ్వాసాన్ని కోల్పోకుండా ముందుకు సాగితేనే వృత్తిపరంగా, వ్యక్తిగతంగా విజయాలు సాధించగలమని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎంఎస్ఆర్ డీన్ డా. అల్ఫ్రెడ్ జె. అగస్టిన్,అపోలో నాలెడ్జ్ సిటీ యూనిట్ హెడ్ ఎస్. బాలరాజ్, ఎఐఎంఎస్ఆర్ అసోసియేట్ డీన్ డాక్టర్ ఉషా అడిగ, డిప్యూటీ డైరెక్టర్ (స్టూడెంట్ అఫైర్స్) డా. శ్రావణ దీప్తి, ఎఐఎంఎస్ఆర్‌తో పాటు ది అపోలో యూనివర్శిటీకి చెందిన అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంతర్జాతీయ అనుభవం కలిగిన అధ్యాపకుల ద్వారా లభించిన ఈ అవగాహన తమ భవిష్యత్ వైద్య కెరీర్‌కు ఎంతో దోహదపడుతుందని విద్యార్థులు అభిప్రాయపడ్డారు.

ఆలతూరులో పల్స్ పోలియో

విశాలాంధ్ర-కార్వేటినగరం: మండల పరిధిలోని ఆలత్తూరు గ్రామంలో ఆదివారం చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలను పి ప్రకాష్, దయానిధి వేశారు. ఈ చుక్కలు ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరూ తప్పనిసరిగా వేసుకోవాలని పిల్లల తల్లిదండ్రులకు సూచించారు. ఈ చుక్కలు వేసుకోవడం వల్ల పిల్లలందరూ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

బొజ్జల శబరిమల యాత్ర

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజల అభివృద్ధి, సంక్షేమం, సుభిక్షం, శాంతి, శ్రేయస్సు ఆకాంక్షిస్తూ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి తన స్నేహితునితో కలిసి శబరిమల యాత్రకు బయలు దేరారు. ఉన్నతమైన సంకల్పంతో శ్రీకాళహస్తి ప్రజల అభివృద్ధిని కాంక్షించి, ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, నియోజకవర్గం సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ఆయన శబరిమలలో అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సన్నిధానం చేరుకుని అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. హరి హర పుత్రుని ఆశీస్సులు అందరికీ ఉండాలని వేడుకున్నారు.

షేక్ జావేద్‌కు సన్మానం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: గోవాలో జరిగిన ఐసీఎస్ బాడీ బిల్డింగ్ జాతీయ పోటీల్లో షేక్ జావేద్ బంగారు పతకం సాధించిన విషయం విధితమే. అందులో భాగంగా ఆదివారం పురపాలక సంఘ కార్యాలయంలో కమిషనర్ భవానీ ప్రసాద్ అతనిని ఘనంగా సత్కరించారు. ఆయన మాట్లాడుతూ పట్టణ వాసికి బంగారు పతకం రావడం సంతోషకరమన్నారు. ఈకార్యక్రమంలో సచివాలయ కార్యదర్శులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పల్స్ పోలియోలో పాల్గొన్న గాలి మురళి నాయుడు

విశాలాంధ్ర-తొట్టంబేడు: రెండుపోలియో చుక్కలు వేయించడం వలన చిన్నారులకు నిండు జీవితం ఇచ్చినట్లు అవుతుందని టీడీపీ సీనియర్ నాయకులు గాలి మురళినాయుడు అన్నారు. మండలం లోని కొణతనేరిలో మొదటి విడత పోలియో కార్యక్రమాలో ఆయన పాల్గొన్ని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి నియోజ కవర్గ అభివృద్ధికి ఎంతో కృషిచేస్తున్నారన్నారు. 0 - 5 వయసుల పిల్లలకు తప్పని సరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ మాజీఅధ్యక్షుడు గోగినేని భాస్కర్‌నాయుడు, హెల్త్ సూపర్‌వైజర్ అమ్మణమ్మ, సువార్త, కొణతనేరి అంగన్‌వాడీ టీచర్ దివ్యభారతి, అరుణ, సంధ్య, ఆశా వర్కర్, గాలి సుధాకర్‌నాయుడు, వసంతం, ప్రకాష్‌నాయుడు, గాలి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో పోలియో చుక్కలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పట్టణంలో పోలియో చుక్కలు వేసే కార్యక్రమంలో భాగంగా జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల, బాబుగ్రహారం పురపాలక ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాలలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమానికి భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు సహకరిం చారు. స్కౌట్ మాస్టర్లు మణి, మహేంద్ర, అజారుద్దీన్, విజయ్ కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

శాంతిపురం మండలంలో విద్యుత్ వెలుగులు

విశాలాంధ్ర-శాంతిపురం: శాంతిపురం మండలానికి చెందిన ప్రతి గ్రామంలోనూ ఎల్ఈడి బల్బులు కరెంటు స్తంభాలకు అమర్చనున్నట్లు మండల తెలుగుదేశం అధ్యక్షులు ఉదయ్ పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు సూచనల మేరకు ప్రతి గ్రామంలోనూ ఎల్ఈడి వీధి దీపాలు ఏర్పాటు చేయడం జరుగు తుందని, మండల కేంద్రమైన శాంతిపురం లో జరిగినటువంటి కార్యక్రమంలో ఆయన తెలియజేశారు. మారుమూల గ్రామాలలో సైతం ఇకపై ఎల్ఈడితో కూడిన విద్యుత్ స్తంభాలనే చూస్తారని ఆయన అన్నారు.

ఘనంగా జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటి నగరం గాండ్ల మెట్ట కూడలి వద్ద మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ లతా బాలాజీ మాట్లాడుతూ 2029 జరిగే ఎన్నికలలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా కృపాలక్ష్మి మాట్లాడుతూ కోటవి ప్రభుత్వం మెడికల్ కాలేజీల్ని ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి దేవకీ లోకనాథ్ రెడ్డి, మండల కన్వీనర్ శేఖర్ రాజు, సర్పంచ్ ధనుంజయ వర్మ, శేషాద్రి, లోకనాథ్ రెడ్డి, పట్నం ప్రభాకర్ రెడ్డి, మునికృష్ణ, ఎంపీటీసీ శ్రీనివాస లురెడ్డి, శివ ప్రకాష్ మొద లి, వరల్డ్ రెడ్డి, లోకనాథం నాయుడు, మురళీకృష్ణారెడ్డి, పురందరు, వెంకటరత్నం, నందగోపాల్ శెట్టి, ఆకుల గోపి వెంకటేష్, మోహనమ్మ శ్రీనివాసులు అనంతరం పేదలకు అన్నదానం నిర్వహించారు. ఎంపీడీవో సముదాయం వద్ద ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రెండు చుక్కలు జీవితాంతం రక్షణ

రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ డైరెక్టర్ నాగేశ్వర రాజు

విశాలాంధ్ర-కార్వేటినగరం: భవిష్యత్తు తరాల ఆరోగ్య రక్షణ కోసం ప్రభుత్వం చేపట్టిన పల్స్ పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆర్కేవిబిపేట అంగన్వాడి కేంద్రం లో రాష్ట్ర పొల్యూషన్ డైరెక్టర్ నగలపాటి నాగేశ్వర రాజు పల్స్ పోలియో చుక్కలను వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సున్నా ఐదు సంవత్సరాలలోపు చిన్నారులంతా చుక్కలు వేయించుకోవాలని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. రెండు చుక్కలు జీవితాంతం రక్షణ అని గుర్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ పురం మార్కెటింగ్ డైరెక్టర్ జ్ఞానేశ్వరి, టిడిపి నాయకులు పి చంద్ర మౌళి రెడ్డి, రాము, వైద్య సిబ్బంది, అంగనవాడి టీచర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

దాసుకుప్పం పిహెచ్‌సి పరిధిలో పల్స్ పోలియో

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు మండలం దాసు కుప్పం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఆదివారం జరిగిన పల్స్ పోలియో కార్యక్రమంలో 4088 మంది పిల్లలకు గాను 3964 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఇందులో భాగంగా ప్రతి గ్రామంలోనూ సంబంధిత ఏఎన్ఎంలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లు పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగింది. 0-5 సంవత్సరాలు లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టాయి. ఈ నేపథ్యంలో సత్యవేడు ఆర్టీసీ బస్టాండ్లో దాసుకుప్పం పిహెచ్చి వైద్యాధికారి డాక్టర్ క్రిస్టల్దాస్ ఆధ్వర్యంలో పిల్లలకు సంబంధిత ఏఎన్ఎం పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఓ సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటిని దర్శించుకున్న ఏపీహైకోర్టు జడ్జి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామిని ఆది వారం ఏపీ హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ నయనాల జయసూర్య కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. దక్షిణ గోపురం వద్ద ఆలయ అధికారులు వారికి సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయ స్వామి సన్నిధి వద్ద వేదపండితులు వారిని ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఏఈవో మోహన్, ఏపీఆర్వో రవి, తిరుపతి ప్రోటోకాల్ జడ్జి గురునాథం, స్థానిక న్యాయమూర్తులు శ్రీనివాస్‌నాయక్, బేబీ రాణి, కృష్ణప్రియ, కోర్టు సూపరింటెడెంట్ రవి, టూ టౌన్ సీఐ నాగార్జున రెడ్డి ,కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న పుట్టిన రోజు అందరికీ పండుగ రోజు

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: వైఎస్ఆర్ బిడ్డగా రాజకీయాల్లోకి అడుగుపెట్టి, తన సంక్షేమ పాలనతో కోట్లాది మంది ప్రజల గుండెల్లో దేవుడిగా నిలిచిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు పండుగ వాతావరణంలో ఘనంగా జరుపుకున్నారు.తిరుపతి రూరల్ మండల పరిధిలోని ఉమ్మడి శెట్టిపల్లి పంచాయతీ తరఫున నిర్వహించిన వేడుకలు ఉత్సాహ భరితంగా సాగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చంద్రగిరి నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి స్థానిక నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు తినిపించారు.

జిఎస్టి పై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరులోని విద్యార్థులకు ఎస్‌వి కంప్యూటర్ చెన్నై ఎస్‌జిఎస్ జిఎస్‌టి సంస్థ ఆధ్వర్యంలో కంప్యూటర్ అవగాహన సదస్సు పుత్తూరు లోని ఎస్.వి. కంప్యూటర్ మరియు చెన్నై ఎస్.జి.ఎస్. జిఎస్‌టి సంస్థ వారి ఆధ్వర్యంలో బి.కామ్ విద్యార్థులకు జి.ఎస్.టి పరిజ్ఞానం మరియు అవకాశాలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా చెన్నై లోని జిఎస్‌టి సంస్థ ప్రతినిధి ప్రొ. ఎస్.సుందరమూర్తి మాట్లాడుతూ పుత్తూరు లోని గ్రామీణ ప్రాంతంలో ఉన్న విద్యార్థులకు ఎస్.వి.కంప్యూటర్ లో ప్రాక్టికల్ జి.ఎస్.టి. మరియు ఆదాయపు పన్ను అకౌంటింగ్ ఫైలింగ్ క్లాసులు నిర్వహించి వారికి చెన్నై లో వివిధ సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వి కంప్యూటర్ డైరెక్టర్ వి.మణికంఠ జిఎస్ఎస్ ఆఫీసర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చెన్నై ఛార్టర్డ్ అకౌంటెన్సీ కాంతారాజ్ మరియు జిఎస్ఎస్ ఆఫీసర్ సుందరమూర్తి మరియు ఎస్‌వి కంప్యూటర్ డైరెక్టర్ వి.మణికంఠ మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పోలియో రహిత లక్ష్యానికి పుత్తూరులో సమిష్టి కృషి

విశాలాంధ్ర-పుత్తూరు: పోలియో రహిత సమాజం లక్ష్యంగా పుత్తూరు పట్టణంలోని బాలికల హైస్కూల్‌లో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన నగరి నియోజకవర్గ ఇంచార్జ్ మెరుపుల మహేష్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కటికం నాగార్జున, పుత్తూరు మండల అధ్యక్షుడు జగదీశ్వరరాజు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అనంతరం మెరుపులు మహేష్ మాట్లాడుతూ నిండు జీవితానికి రెండు చుక్కలు, ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ, వైద్య సిబ్బంది పోలియో చుక్కలు వేస్తున్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తెలిపారు. అలాగే చైతన్య సాగర్, తరుణ్, టీడీపీ 16వ వార్డు ఇంచార్జ్ లక్ష్మణ ఆచారి, భాస్కర్ తదితరులు హాజరై, ఐదు సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలంటూ తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు పలువురు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-గూడూరు: మాజీ ముఖ్యమంత్రి, వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు గూడూరు పట్టణంలో ఘనంగా జరిగాయి. స్థానిక బనిగి సాహెబ్ పేట ప్రాంతంలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, వైకాపా సీఈసీ సభ్యుడు ఎల్లసిరి గోపాల్ రెడ్డి తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సనత్ నగర్ లోని పార్టీ కార్యాలయంలో జగన్ జన్మదినం సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ మాట్లాడుతూ.. తండ్రి వైఎస్సార్ అడుగుజాడల్లో జగన్మోహన్ రెడ్డి నడుస్తూ అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల గుండెల్లో నిలిచిపోయారన్నారు. మాజీ సీఎం జగన్ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అబినందనీయమని ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, వైకాపా సీఈసీ సభ్యుడు ఎల్లసిరి గోపాల్ రెడ్డి కొనియాడారు. గూడూరులోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో వారు పాల్గొన్నారు. పట్టణం లోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో జడ్పీటీసీ సభ్యురాలు యామిని, పార్టీ నాయకులు ఊటుకూరు మహేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి, బత్తిని విజయకుమార్, మేరిగ రేవంత్, నాగులు, బొమ్మిడి శ్రీనివాసులు,రేవంత్,సుభాన్,మండ్ల సురేష్ బాబు, ఆల్తాఫ్, తదితరులు పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజానికి కృషి చేద్దాం: మిన్నల్ రవి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పోలియో రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టీడీపీ నాయకులు వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల రవి పిలుపునిచ్చారు. పట్టణంలోని 18వ వార్డు పరిధిలో చిన్నారులకు పల్స్‌పోలియో కార్యక్రమం నిర్వహించారు. వారు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పోలియో రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో, చిన్నారుల ఆరోగ్య భవిష్యత్తును దృ ష్టిలో పెట్టుకొని పల్స్ పోలియో కార్యక్రమాన్ని చంద్రబాబు నాయుడు తను అధికారంలో ఉన్న ప్రతీసారి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారని తెలియజేశారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు. ఒక సామాజిక ఉద్యమంగా చంద్రబాబు నాయుడు పాలనలో కొనసాగుతుందని, గత ఐదు సంవత్సరాల జగన్మోహన్ రెడ్డి పాలనాకాలంలో ఎప్పుడూ కూడా పల్స్ పోలియో కార్యక్రమాన్ని చేపట్టిన దాఖలాలు లేవని గుర్తు చేశారు. ఆదివారం నుండి మంగళవారరవరకు మూడు రోజులపాటు పల్స్ పోలియో కార్యక్రమం జరుగుతుందని, కాబట్టి తల్లిదండ్రులు తమ పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయించడం మరచిపోవద్దని విన్నవించారు. ఈ కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తిరుపతి పార్లమెంటు నాయకులు సయ్యద్ చాంద్ బాషా, గాజుల భగత్, నూర్ మహమ్మద్, భరత్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పోలియో నివారణే ప్రభుత్వ ధ్యేయం: హేమంత్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు మండల పరిధిలోని కొత్త తుంగ పాలెం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం నందు చెన్నూరు నీటి సంఘం అధ్యక్షులు యారమాపు హేమంత్ కుమార్ రెడ్డి పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు ఏళ్ళ లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని, పోలియో రహిత రాష్ట్రం కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

పల్స్ పోలియో విజయవంతం

విశాలాంధ్ర-వరదయ్యపాలెం: తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలంలోని పాండూరు ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో ఆదివారం సంబంధిత ఏఎన్ఎం సునీత, ఆశా వర్కర్ జ్యోతి, అంగన్వాడి కార్యకర్త సుబ్బ రత్నం సమక్షంలో పిల్లలకు పోలియో చుక్కలు వేసి కేంద్రాన్ని ప్రారంభించిన సాగునీటి నీటి సంఘం అధ్యక్షులు ఎస్ సురేష్ రెడ్డి, ఈ కార్యక్రమంలో విశ్రాంత ఆర్ అండ్ బి సిఈ పరంధామ రెడ్డి తనయుడు శ్రీనివాసరెడ్డి, తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఎస్ ప్రతాప్ రెడ్డి పిల్లలకు పల్స్ పోలియో చుక్కలను వేశారు. బిజెపి సీనియర్ నాయకులు వి.భాస్కర్ రెడ్డి, తెలుగుదేశం నాయకులు, ఆర్ మాధ వయ్య, తదితరులు పాల్గొని పల్స్ పో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఘనంగా జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-రామకుప్పం: మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ సిపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి 54వ జన్మదినాన్ని పురస్కరించుకుని మండల వ్యాప్తంగా వైసీపీ నాయకులు కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా మండల కేంద్రంలోని వైయస్సార్స్ సర్కిల్ వద్ద వైసీపీ మండల అధ్యక్షుడు బాబురెడ్డి, కో కన్వీనర్ చంద్రారెడ్డి ల ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు భారీ కేక్ కట్ చేసి బాణాసంచా పేల్చి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ సంబరాలు జరుపుకున్నారు. అదేవిధంగా మండల పరిధిలోని 90 బందార్లపల్లి పంచాయతీ సర్పంచ్ రాజగోపాల్ మరియు అదే పంచాయతీ ఎంపీటీసీ 2 సౌమ్య రాజగోపాల్ లు వైయస్ జగన్మోహన్ రెడ్డి ని తాడేపల్లిగూడెం లోని పార్టీ కార్యాలయంలో స్వయంగా ఆయనకు కలిసి పుష్ప గుచ్చం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల వైసీపీ కోకన్వీనర్ 2 పెనువేలు సింహ, వైసీపీ నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు బర్కతుల్లా, బైపరెడ్లపల్లి సర్పంచ్ ఆనందప్ప, ముద్దనపల్లి సర్పంచ్ సికిందర్, మండల మైనారిటీ నేతలు సైఫుల్లా సాబ్, తన్వీద్ పాషా, కేశవరెడ్డి, మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

వెంకటగిరిలో వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-వెంకటగిరి: వెంకటగిరి వైయస్సార్సీపి సమన్వయ కర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి భారీ కేక్ కట్టింగ్, రక్తదాన శిబిరం నిర్వహణ నేదురుమల్లి బంగ్లాలో బాణాసంచాతో సంబరాల హెూరు.. ఎస్సార్సీపీ శ్రేణుల సంబ రాలతో పండుగ వాతావరణంగా మారిన వెంకటగిరి కార్యక్ర మంలో పాల్గొన్న నియోజకవర్గ పరిశీలకురాలు కోడూరు కల్పలత మాజీ సీఎం వైఎస్ జగన్, నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి నాయకత్వానికి మద్దతుగా నినాదాలతో ప్రాంగణం మార్మోగింది.

భక్తిశ్రద్ధలతో ముగిసిన అంకాల పరమేశ్వరి మండల పూజ

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు మండల పరిధిలోని ఎగువ తిరుమల కుప్పం గ్రామంలో వెలిసిన శ్రీ అంకాల పరమేశ్వరి అమ్మవారి మండల పూజా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఆదివారంతో ముగిసింది శనివారం సాయంత్రం కలిసస్థాపన ఆదివారం ఉదయం 5 గంటల నుంచి గ్రామంలో వెలసిన శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయం శ్రీ రాములు ఆలయం లో విశేష పూజలు అభిషేకాలు అలంకరణలు చేశారు అలాగే గ్రామ దేవత అంకాల పరమేశ్వరి ఆలయం ఆవరణలో మండల పూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కలుస్థాపన కలిసి పూజ ప్రత్యేక హెూమాలు అనంతరం అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు అలంకరణలు చేశారు ఉదయం మధ్యాహ్నం రాత్రి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు విద్యుత్ దీపాలంకరణతో సుందరంగా అలంకరించారు రాత్రి మంగళ వాయిద్యాలు డప్పు వాయిద్యాల నడుమ అమ్మవారిని ప్రత్యేక పుష్పాలతో విద్యుత్ దీపాలంకరణతో సుందరంగా అలంకరించి పురవీధుల్లో పూరేగించారు భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పూజకు హాజరయ్యారు.

జననాయకుని జన్మదిన శుభాకాంక్షలు

విశాలాంధ్ర-వరదయ్యపాలెం: నిన్నవరదయ్యపాలెంలో ప్రజల మనసు గెలిచిన జన నాయకుడుకి జన్మ దిన వేడుకలు ఉదయం 10 గంటలకు విగ్రహం వద్ద జగనన్న జన్మదిన వేడుకలు పార్టీ శ్రేణులు, ప్రజలకు పిలుపునిచ్చిన మండల పార్టీ అధ్యక్షులు నాయుడు దయాకర్ రెడ్డి ప్రజల మనసుగెలిచిన ప్రజానాయకుడు సంక్షేమ ప్రదాత నవరత్నాల సృష్టికర్త.. ప్రజా బంధువుప్రజల మనిషి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సీపి అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు నిన్న అనగా ఆదివారం ఉదయం 10 గంటలకు వరదయ్యపాలెం బస్టాండ్ ఆవరణలోని వైఎస్ఆర్ విగ్రహంవద్ద జరిగినాయి అధినేత జన్మదినం సందర్భంగా కేక్ కటింగ్, అన్నదానం సేపట్టారు కావున మండలంలోని వైఎస్ఆర్సిపి నాయకులు, పార్టీ శ్రేణులు, ఎంపీపీలు, జడ్పిటిసిలుసర్పంచులు, ఎంపీటీసీలు, ఇతర వైఎస్ఆర్సిపి అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రజల మనసు గెలిచిన ప్రజా నాయకుడు జన్మదిన వేడుకల్లో పాలుపంచుకున్నారు.

హరేకృష్ణ దాస్ ఆశయాలు నేటికి ఆదర్శం: ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

విశాలాంధ్ర-తిరుపతి: ఉత్కళ కేసరి, స్వాతంత్ర్య సమరయోధులు డాక్టర్ హరే కృష్ణ మహాతబ్ 125వ జన్మదినోత్సవం సందర్భంగా జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో ఒడిస్సా ఛైయిర్ మూడు రోజుల సెమినార్ ను ఆదివారం ఉదయం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రారంభించారు. డాక్టర్ హరే కృష్ణ మహాతబ్ ఒడిస్సాకే కాకుండా దేశానికే మార్గదర్శకుడైన నాయకుడని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. తొలి ఒడిస్సా ముఖ్యమంత్రిగా ఆ రాష్ట్ర నిర్మాణంలో డాక్టర్ మహాదాస్ పాత్ర ఎనలేనిదని ఆయన కొనియాడారు. ఆధ్యాత్మిక కేంద్రంగా తిరుపతి, సాంస్కృతిక వారసత్వ కేంద్రంగా ఒడిశా వర్ధిల్లితూ భారతదేశ ఆత్మను ప్రతిబింభిస్తున్నాయని ఆయన చెప్పారు. రాజకీయాలు అధికారం కోసం కాదు ప్రజల సేవ కోసమని జీవితాంతం ఆచరించిన డాక్టర్ మహాతబ్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని ఆయన కోరారు.

స్వీయచరిత్ర కానుక

విశాలాంధ్ర-తిరుపతి సిటీ: తిరుపతి జిల్లా రచయితల సంఘం ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా సభ జయప్రదంగా జరగాలని ఆకాంక్షిస్తూ - సంఘంలో శాశ్వత సభ్యత్వమున్న గల్లా అరుణకుమారి ఇటీవల ప్రచురించిన తన స్వీయచరిత్ర ఐదు పుస్తకాలను సంఘానికి కానుకగా పంపారు. నిర్వాహకులు సభలో పాల్గొన్న రచయితలు, పుస్తక ప్రేమికులకు లాటరీ నిర్వహించి గొడుగుచింత గోవిందయ్య, ఉమాపతి, గజేంద్ర రెడ్డి, రొడ్డా సురేంద్ర, నవీన్ లకు స్వీయచరిత్రను బహుమతిగా ప్రదానం చేశారు.

నోటీసు

విల్ కేస్ నెం.03/2025

గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలం ప్లాట్ నం. 422, డి-బ్లాక్, అమరావతి ఐకాన్ అపార్ట్‌మెంట్స్, ఆశ్రమం రోడ్డు, కాపురస్తులు ఆకుల వెంకట శివయ్య, తండ్రి : ఆకుల సిద్దప్ప తన తాలూకు ఈ దిగువ తెలిపిన ఆస్తులు తన తదనంతరం తన సోదరుని కూతురుకి చెందులాగున ది. 14-07-2025 వీలునామాను ప్లాట్ నెం. 422, డి-బ్లాక్, అమరావతి ఐకాన్ అపార్ట్‌మెంట్స్, ఆశ్రమం రోడ్డు, తాడేపల్లి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. తన నివాసంలోని వీలునామాను వ్రాసిరి. తన పెద్దనాన్న గారు ది. 14-08-2025 సం॥రం తేదీన డాక్టర్ రమేష్ కార్డియాక్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, విజయవాడ మరణించినట్లుగా చెప్పుచూ ఆకుల శ్వేత గారు సదరు వీలునామాను విచారణ నిమిత్తం పటమట సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయములో ది. 10-12-2025 సం॥రం తేదీన దాఖలు చేసినారు. **ఆస్తుల వివరములు :**

1. ద్వి అంతస్తుల భవనం, డోర్ నంబర్ 15-5-13-2, ఆర్.ఆర్.ఎస్. కాలనీ, మదనపల్లి మునిసిపాలిటీ, అన్నమయ్య జిల్లా.
2. భూమి + 2 అంతస్తులు కలిగిన భవనం, డోర్ నెం. 10-91-1, ప్లాట్ నం. 17, ది గంగరాపు రామయ్య లేఅవుట్, సర్వే నం. 415/5, పొన్నుటిపాలెం గ్రామ పంచాయితీ పరిధిలో, మదనపల్లి మండలం, అన్నమయ్య జిల్లా.
3. రెండు ఖాళీ హౌస్ ప్లాట్లు, ప్లాట్ నంబర్లు 1 మరియు 2, మొత్తం విస్తీర్ణం 479.25 చదరపు గజాలు, సర్వే నంబర్ 776/1, సోమలగడ్డ వద్ద, చిన్న తిప్ప సముద్రం గ్రామ పంచాయత్, మదనపల్లి మండలం, అన్నమయ్య జిల్లా.
4. నా అవిభాజిత భాగం కలిగిన వ్యవసాయ భూములు, కోటవూరు గ్రామం మరియు బీ.కోతకోట మండలం పరిధిలోని వివిధగ్రామ పంచాయితీలలో ఉన్నవి, అన్నమయ్య జిల్లా.

పైన వివరించిన వీలునామా పుట్టుక గురించి విచారణను ది. 06-01-2026 సం॥రం తేదీకి వాయిదా వేయబడినది. కనుక సదరు వీలునామా రిజిస్ట్రేషన్ గురించి ఆక్షేపణలను వాయిదా రోజున సాయంకాలం గం. 3.00 లకు స్వయముగా గాని లేక లాయరు గారి ద్వారా గాని తెలియపర్చుకోవలెను. సాక్షులను స్వయముగా హాజరు పర్చుకోలేని యెడల వాయిదాకు పది రోజులు అధికారం పొందిన ఏజెంట్ మూలముగా గాని తప్పక హాజరుకావాలసినది. ముందుగా యీ కార్యాలయము ద్వారా సమనులు పంపుకొనవచ్చును.

సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయం,
పటమట
తేది : 17-12-2025

(ఎస్. రేవంత్)
సబ్ రిజిస్ట్రారు, పటమట.

విశాలాంధ్ర

పార్టీ సభ్యులకు రాజకీయ సైద్యంతిక శిక్షణా తరగతులు

సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి పి.మురళి

విశాలాంధ్ర-పుత్తూరు: బూర్జువా పార్టీలకు అధికారమే తప్ప ప్రజా సమస్యలు పట్టవని సీపీఐ జిల్లా కార్యదర్శి పి.మురళి అన్నారు. పుత్తూరు సిపిఐ పార్టీ కార్యాలయంలో డి.మహేష్ అధ్యక్షతన ఆదివారం పార్టీ సభ్యులకు ప్రజాసంఘాల నాయకులకు రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి మాజీ ఎస్వీ యూనివర్సిటీ ప్రొఫెసర్ వెంకటరమణ శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ శిక్షణా తరగతుల్లో సిపిఐ నాయకులు గోపి చంద్రబాబు, రమణ, నవీన్, తిరుమలయ్య, కృష్ణారెడ్డి, దిలీప, బాబు, సర్వనా, రాజగోపాల్, రోజా మీనా సాయి కిరణ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పోలియో రహిత ప్రభుత్వ లక్ష్యంః ఎమ్మెల్యే ఆరణి

విశాలాంధ్ర-తిరుపతి: జాతీయ పోలియో దినోత్సవం సందర్భంగా ఆదివారం ఉదయం ఎంఆర్ పల్లి అర్బన్ హెల్త్ సెంటర్ లో పోలియో చుక్కలను పిల్లలకి వేసి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కార్యక్రమాన్ని ప్రారంభించారు. పోలియో చుక్కలు ప్రతి తల్లితండ్రి తప్పనిసరిగా తమ చిన్నారులకు వేయించాలని ఎమ్మెల్యే కోరారు. పోలియో చుక్కలు వేయించకపోతే భవిష్యత్ లో పోలియో వ్యాధి కారణంగా వైకల్యాన్ని పిల్లలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి తలెత్తుతుందని ఆయన హెచ్చరించారు. పోలియోరహిత రాష్ట్రంగా నిలిపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనాయకులు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ కార్పోరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, శ్యాప్ ఛైర్మన్ రవి నాయుడు, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, గంగమ్మ గుడి ఛైర్మన్ మహేష్ యాదవ్, వన్నెకుల క్షత్రియ కార్పోరేషన్ డైరక్టర్ బాలసుబ్రమణ్యం అయ్యంగార్, టిడిపి సీనియర్ నాయకులు కందాటి సురేష్, టిడిపి నగర అధ్యక్షులు చిన్నబాబు, జెడబ్ల్యూ విజయ్ కుమార్, తేజస్వీ బాబు, జనసేన నగర అధ్యక్షులు రాజా రెడ్డి, నాగార్జున రావు, వూసా మాధవ రావు, డిఎం అండ్ హెచ్ ఓ బాలకృష్ణ నాయక్, ఇమ్యూనైజేషన్ స్పెషల్ ఆఫీసర్ రామ్ నాథ్ రావు, ఇమ్యూనైజేషన్ అధికారిణి శాంతి కుమారి, జిల్లా మలేరియా అధికారి రూప్ కుమార్, హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్ రెడ్డి తదితరలు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవలు ప్రశంసనీయం

బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: గత ఏడు రోజులుగా జీడ్పి బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న బేసిక్ స్కౌట్స్ మాస్టర్ల శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను కూడా చిన్న తనంలో స్కౌట్ విద్యార్థి అని, చాలా సార్లు తిరుమలకు స్కౌట్స్ తరపున వెళ్లి శ్రీవారికి సేవలు అందించినట్లు చెప్పారు. స్థానికంగా తన మిత్రుడు రమేష్ సారధ్యంలో సేవాకార్యక్రమాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ చురుగ్గా పాల్గొంటున్నారని ప్రశంసించారు. అలాగే ప్రస్తుతం శిక్షణ పొందిన స్కౌట్ మాస్టర్లు వారి పాఠశాలలోని విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రైనింగ్ కమీషనర్ జి. వెంకటేశ్వర్లు, ఇంచార్జి కార్యదర్శి జి. విజయ్ కుమార్, స్కూల్ గేమ్ జిల్లా కార్యదర్శి కిషోర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య, స్కౌట్ మాస్టర్లు సత్యనారాయణ, మణి, షేక్ అజారుద్దీన్, మహేంద్ర, మణికంఠ, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు కార్యక్రమాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రతి పంచాయతీ కేంద్రంలోనూ ఆయన బ్యానర్లు పెట్టి నాయకులు,కార్యకర్తలు కేక్ కట్ చేసి ఉత్సాహంతో పండుగ వాతావరణం లాగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బైరెడ్డిపల్లి మండల వైఎస్ఆర్సిపి నాయకులు రాష్ట్ర వైఎస్ఆర్సిపి కార్యదర్శి మొగసాల కృష్ణమూర్తి,బైరెడ్డిపల్లి మండల ఎంపీపీ మొగసాల రెడ్డప్ప,పంచాయతీ సర్పంచులు,ఎంపీటీసీలు స్వచ్ఛందంగా పాల్గొని పుట్టినరోజు కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

జగన్ జన్మదినం సందర్భంగా దుప్పట్ల పంపిణీ

విశాలాంధ్ర-చిట్టమూరు : మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వైయస్సార్సీపీ సీనియర్ నాయకులు,దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ డిఆర్ యుసిసి సభ్యులు చిట్టమూరు మండలం మొలకలపూడికి చెందిన పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ప్రజల మద్దతుతో సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో ఏ పల్లెకు వెళ్లినా ఆయన ముద్ర కనిపిస్తుందని,ప్రభుత్వ పాలనను ప్రజల ముంగిటకు తెచ్చిన వ్యక్తి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు. మళ్లీ వచ్చేది జగన్ ప్రభుత్వమే మంచి రోజులు త్వరలోనే వస్తాయని తెలియజేశారు.

పోలియో రహిత సమాజ నిర్మాణానికి అందరూ కృషి చేయాలి

తిరుపతి రూరల్ ఎంపిపి మూలం చంద్రమోహన్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించి ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తిరుపతి రూరల్ మండల ఎంపిపి మూలం చంద్రమోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పేరూరు గ్రామంలో నిర్వహించిన పోలియో చుక్కల కార్యక్రమంలో ఆయన పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజానికి రెండు చుక్కలు: టీడీపీ మండల అధ్యక్షుడు

విశాలాంధ్ర - రామకుప్పం : ఐదు సంవత్సరాల లోపు పిల్లల కు తప్పకుండా రెండు చుక్కలు పల్స్ పోలియో మందు వేయించి పోలియె రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ తమ వంతు దోహదపడాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వెంకటరమణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని పిల్లలకు రెండు చుక్కలు వేసి ప్రారంభించారు కార్యక్రమంలో ఐటీడిపి మండల అధ్యక్షుడు సురేష్, మండల మైనారిటీ అధ్యక్షుడు ఆదిల్ బాషా, నిసార్, మరియు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

జగనన్న పాలనలోనే సంక్షేమం,అభివృద్ధి

విశాలాంధ్ర-కోట: జగనన్న పాలనలోనే సంక్షేమం అభివృద్ధి సాధ్యమని వైఎస్ఆర్.సి.పి.రాష్ట్ర సీఈసీ సభ్యులు పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. కోట క్రాస్ రోడ్డులోని దివంగత ముఖ్యమంత్రి. వైయస్సార్ విగ్రహం వద్ద ఆదివారం వైకాపా మండల పార్టీ అధ్యక్షులు పలగాటి సంపత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బాణా సంచకాల్చి, భారీ కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్యాంప్రసాద్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ఇప్పటివరకు దేశంలోని ఏ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టని సంక్షేమ పథకాలు వైయస్ జగన్మోహన్ రెడ్డి తన పాలనలో ప్రవేశపెట్టి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దాసరి కోటయ్య,పాదర్తి రాధాకృష్ణారెడ్డి, యరటిపల్లి మధుసూదన్ రెడ్డి,నాగూర్ రెడ్డి, దువ్వూరు రమణారెడ్డి, చిల్లకూరు సాయి ప్రసాద్ రెడ్డి, శశిధర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు షేక్ రేష్మ,సుధా రెడ్డి, భక్తవత్సల రెడ్డి పరంధామిరెడ్డి, పుట్టా నారాయణ, శ్రీరామ్ సురేష్, ఆములూరు, నాగార్జున, నాగరాజు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పక్షవాతానికి స్వస్తి పోలియో చుక్కలతోనే సాధ్యం

విశాలాంధ్ర - కుప్పం: 5 సంవత్సరాల లోపు పిల్లలు పోలియో చుక్కలు వేసుకొనేలా చూడాలని పిల్లల తల్లితండ్రులకు మాజీ జడ్పీటీసీ బేటప్ప తెలిపారు. పోలియో వైరస్ వల్ల వచ్చే అంటువ్యాధి, ఇది శాశ్వత పక్షవాతానికి కారణమవుతుంది, ఒ ఎన్ కొత్తూరులో పోలియో చుక్కలు వేసి కార్యక్రమం ను ప్రారంభించారు.

రెండు చుక్కలు - జీవితాంతం రక్షణ: నగరి ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పుత్తూరు: భవిష్యత్ తరాల ఆరోగ్య రక్ష కోసం ప్రభుత్వం చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని తల్లిదండ్రులందరూ వినియోగించుకోవాలని నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ పిలుపునిచ్చారు. ఆదివారం పుత్తూరు ప్రభుత్వం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి, చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా 0-5 ఏళ్ల లోపు చిన్నారులకు చుక్కలు వేయడమే లక్ష్యమని తెలిపారు.?పోలియో చుక్కలు వందశాతం సురక్షితమని, ఎటువంటి అపోహలు లేకుండా తల్లిదండ్రులు తమ పిల్లలకు వేయించాలని సూచించారు.?పనులు ఉన్నా అశ్రద్ధ చేయకుండా, "రెండు చుక్కలు - జీవితాంతం రక్షణ" అని గుర్తించి, దగ్గర్లోని కేంద్రాలకు వెళ్లి పిల్లలకు చుక్కలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా ప్రయోజనాల సేవా భవనాలు ప్రారంభం

ప్రజా ప్రయోజనాల సేవా భవనాలను ప్రారంభించిన పూతలపట్టు ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పూతలపట్టు: ఇటీవల పూతలపట్టు మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రజా ప్రయోజనాల సేవ భవనాలు ను ఆదివారం పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ ప్రారంభించారు. పూతలపట్టు జాతీయ రహదారికి ఆనుకొనిఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అన్నపూర్ణ ఆట స్థలానికి ఆనుకొని ఉన్న స్థలంలో పంచాయతీ సముదాయం కొరకుఆయన శంకుస్థాపన చేశారు. జిల్లా పరిషత్ నిధుల నుండి 35 లక్ష రూపాయలు రావడం జరిగిందని తెలియజేశారు. సంవత్సర క్రితం నిర్మించిన గ్రంథాలయ భవనాన్ని అనంతరం సచివాలయం టు భవనాన్ని పంచాయతీ సముదాయాన్ని ఆయన ప్రారంభించారు. బజార్ వీధి సంత గేటు ఎదురుగా ఉన్న జిల్లా పరిషత్ 15వ ఆర్థిక సంఘం నిధులతో 50 లక్షలతో నిర్మించిన పంచాయతీ సముదాయము 15 రూములు ను ప్రారంభించారు. సుమారు 50 లక్షల భయంతో 15వ ఆర్థిక సంఘం నిధులతో నిర్మించిన విభవనం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ దొరబాబు చౌదరి రాష్ట్ర నాయకులు యువరాజుల నాయుడు గంగారపు గోపి మాజీ కన్వీనర్ చంద్రమౌళిపూతలపట్టు సింగల్ వేణు అధ్యక్షులు పూతలపట్టు సింగల్ విండో అధ్యక్షులు జగన్నాథం, ఈసీ పల్లె సింగల్ విండో అధ్యక్షులు ఇంద్రసేన నాయుడు, బిసి నాయకులు ఏకంబరం గుంటూరు మురళి చిత్తూరు జిల్లా పార్లమెంట్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గొడుగు చింత దాము, పోటుగనుమ నాగయ్య, బూస్పెల్లి దాము, బంగారుపాలెం బంగారుపాలెం బంగారుపాలెం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గురుస్వామి, మండల యంపిపి కుమారి చంద్ర వద్దేపల్లి ఎంపీటీసీ విజయలక్ష్మి, పూతలపట్టు ఎంపీటీసీ లావణ్య, గణపతి నాయుడు, కాణిపాక బోర్డు డైరెక్టర్ నాగరాజు నాయుడు బంగారు పాల్యం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గురుస్వామి, నాయకుల గణపతి నాయుడు, చిరంజీవి నాయుడు, రమేష్ హిమగిరి నాయుడు ,ఎస్ రమేష్, బిజెపి మండల అధ్యక్షులు ప్రసాద్ జనసేన పార్టీ అధ్యక్షులు మనోహర్, టిడిపి మునిరాజ్, పూతలపట్టు సర్పంచ్ మా శిలామణి సచివాలయ సిబ్బంది నవీన్ ,ఆయేషా, పూజ ,మౌనిక ,విజయ్, శేషాద్రి ,హరి ,ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్ మధుసూదన్ రెడ్డి, నాయకులు చిరంజీవి నాయుడు, పూతలపట్టు పంచాయతీ కార్యదర్శి చంద్రమౌళి , గ్రంథాలయ అధికారి రవీంద్రబాబు, జిల్లా గ్రంథాలయ శాఖ అధికారులు ఎస్ఎస్ శర్మ, తులసి నాయక్, చంద్రశేఖర్ నాయక్, పూతలపట్టు విజయ్, గోపి ,సిబ్బంది జ్యోతి ప్రసాద్, జయరాం, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

గుడిపాల పీహెచ్‌సీలో పల్స్ పోలియో

విశాలాంధ్ర-గుడిపాల: గుడిపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంధ్య మేడం గారి ఆధ్వర్యంలో పల్స్ పోలియో 2025 కార్యక్రమం (నిండు జీవితానికి రెండు చుక్కలు) ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో 0 నుండి 5 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగింది. ఈసారి గుడిపాల పీహెచ్‌సీ పరిధిలో 3092 మంది పిల్లలు లక్ష్యంగా నిర్ణయించగా, వారిలో 3018 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయడం ద్వారా 98 శాతం లక్ష్యాన్ని సాధించడం జరిగింది. అధికారులు, వైద్య సిబ్బంది సమన్వయంతో కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చంద్ర మహేష్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బాల సూర్యనారాయణ, హెల్త్ సూపర్వైజర్ విజయ, హెల్త్ అసిస్టెంట్ చంద్రశేఖర్, ఎంఎల్హెచ్‌పి అనిత, స్టాఫ్ నర్స్ పవిత్ర, ఎఫ్ఎన్‌ఓ కారుణ్య తదితరులు పాల్గొని సేవలు అందించారు. అదేవిధంగా గుడిపాల, పిల్లారి కుప్పం, చిత్తపార, బండపల్లి, బసవపల్లి, వసంతపురం గ్రామాలలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంధ్య, డాక్టర్ చంద్ర మహేష్ మరియు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బాలసూర్యనారాయణ పర్యటించి పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి తనిఖీలు నిర్వహించారు.

విజయవంతంగా పోలియో చుక్కల కార్యక్రమం

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలం లో బైరెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,తీర్థం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు. ఈ కార్యక్రమంలో మండల ఆరోగ్య సిబ్బంది మరియు డాక్టర్ విజయ చందర్,డాక్టర్ అరుణ్ కుమార్, డాక్టర్ పద్మావతి,డాక్టర్ శాలిని ల ఆధ్వర్యంలో ప్రతి పంచాయతీ కేంద్రంలోనూ ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు చుక్కలు వేయడం జరిగినది. ఈ పోలియో చుక్కల కార్యక్రమానికి మంచి స్పందన వచ్చినట్లు ఆరోగ్య సిబ్బంది తెలియజేశారు.

రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర-కార్వేటినగరం రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు పదవీ విరమణ చెందిన ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని విశ్రాంత ఉద్యోగుల రాష్ట్ర ఉపాధ్యాయుడు గురు రాజారావు అన్నారు. కార్వేటినగరం విశ్రాంత ఉద్యోగుల సంఘ సమావేశం వారి భవనంలో ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో విశ్రాంత ఉద్యోగుల రాష్ట్ర ఉపాధ్యక్షులు గురు రాజారావు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఐక్యమత్యంగా ఉండి పోరాటానికి సిద్ధం కావాలన్నారు. కేంద్ర ప్రభుత్వం విశ్రాంత ఉద్యోగుల హక్కులను భంగం కలిగించే విధంగా ఉందన్నారు. 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఉమాపతి రెడ్డిని సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల కార్యదర్శి చెంగమ్మ కోశాధికారి విజయకుమార్ విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

కోడిపందాలు ఆడుతూ పట్టుబడిన జూదరులు

విశాలాంధ్ర- బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలం నెల్లిపట్ల పంచాయతీ, కక్కనూరు గ్రామ పరిసర అటవీ ప్రాంతంలో కోడిపందాలు ఆడుతూ ఉన్నటువంటి ఏడు మందిని పోలీసు వారు శనివారం రాత్రి అదుపులోకి తీసుకోవడం జరిగినది .వీరి వద్ద నుండి రెండు కోళ్లను 18 ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. పక్కా సమాచారంతో కోడిపందాలు ఆడుతున్న ప్రదేశానికి పలమనేరు రూరల్ సీఐ పరశురాముడు,బైరెడ్డిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ చందన ప్రియ, సిబ్బందితో వెళ్లి చాకచక్యంగా పట్టుకోవడం జరిగినది,ఇంకా కొంతమంది పారిపోయినట్లు వారిని కూడా గుర్తించి అదుపులోకి తీసుకుంటామని సబ్ ఇన్స్పెక్టర్ చందన ప్రియా తెలియజేశారు,ఈ దాడిలో పాల్గొన్నటువంటి తమ సిబ్బందికి సర్కిల్ ఇన్స్పెక్టర్ పరశురాముడు అభినందనలు తెలియజేశారు.

రెవెన్యూ క్రీడా పోటీల్లో కార్వేటినగరం ఉద్యోగి సత్తా

విశాలాంధ్ర - కార్వేటినగరం : చిత్తూరు జిల్లా రెవెన్యూ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో కార్వేటినగరం తాసిల్దార్ కార్యాలయంలో ఉద్యోగులు ప్రతిభ కనబరిచారు ఈ మేరకు చిత్తూరు రెవెన్యూ భవనంలో ఆదివారం నిర్వహించిన చెస్ పోటీల్లో తాసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ శివ గణేష్ ప్రతిభ కనపరచడంతో తాసిల్దార్ కే నాగరాజు హర్షం వ్యక్తం చేశారు.

ఘనంగా వైయస్ జగన్ జన్మదిన వేడుకలు.

జన్మదిన వేడుకల్లో పాల్గొన్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి.

విశాలాంధ్ర - చంద్రగిరి: మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వేడుకలను చంద్రగిరిలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పాల్గొన్నారు. వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద భారీ కేక్ కట్ చేసి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-పుత్తూరు: రాష్ట్రీయ సేవ సమితి (రాస్) ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్. వెంకటరత్నం ఆదేశానుసారం, పొదుపు సంఘాల సంచాలకులు వి.నాగరాజు సూచన - సలహాల మేరకు పుత్తూరు స్థానిక సెయింట్ జాన్ లూథరన్ చర్చిలో రాస్ మహిళా పొదుపు సంఘాల సభ్యుల నడుమ అత్యంత కోలాహలంగా కేక్ కట్ చేసి ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా, వైభవోపేతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫాదర్ జాకోబ్ , చర్చ్ ఫాదర్ లూథర్ విచ్చేశారు. ఫాదర్ జాకోబ్ మాట్లాడుతూ శాంతి,కరుణ, దయ, ఓర్పు ,ఆప్యాయత, అనురాగాలు, పెద్దలను గౌరవించడమే జీసస్ శాంతి సందేశమని , కులాలకు మతాలకు ప్రాంతాలకు అతీతంగా ప్రపంచం మొత్తం మీద ఘనంగా జరుపుకునే పెద్ద పండుగ అన్నారు. రాస్ చేస్తున్న అనేక సంక్షేమ అభివ ృద్ధి కార్యక్రమాలు గర్వించదగినవి అని కొనియాడారు. తదుపరి ముగింపు నందు అన్ని రకాల తినుబండారాలను అందరికీ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాస్ సిబ్బంది వేదాచలం, బాలకృష?, ప్రకాష్,శేఖర్, మణి,ఏకాంబరం, ఉష , కనకవల్లి ,జయలక్ష్మి, ధనలక్ష్మి, మీనా, రేవతి, భారతి, మునిరత్నమ్మ, సుజన, స్వాతి, శరవనన్, సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కొత్తగుంటలో ఘనంగా మాజీ సీఎం జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -చిట్టమూరు : రాష్ట్రంలో అన్ని వర్గాలకు సంక్షేమం అందించిన ప్రజా నాయకుడు జననేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని చిట్ట మూరు వైసిపి మండల అధ్యక్షులు సన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి అన్నారు. మండలం కేంద్రంలోని కొత్తగుంట సర్కిల్ లోని డా.వైయస్సార్ విగ్రహం వద్ద ఆదివారం సన్నా రెడ్డి ఆధ్వర్యంలో వైయస్ జగన్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువత అధ్యక్షులు మాచిరెడ్డి సుధీర్ రెడ్డి,కామిరెడ్డి రమేష్ రెడ్డి,బీవీ రమణయ్య,అనీల్ రెడ్డి,లోకేష్ రెడ్డి, కలుగుర్తిపాడు సరేష్,వైసీపీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి సేవలో డిఆర్డిఓ డైరెక్టర్

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని భారత డిఆర్డిఓ సెక్రటరీ, స్ట్రాటజిక్ మెటీరియల్ పాలసీ (బ్రహ్మోస్) జనరల్ డైరెక్టర్ జైతీర్థ ఆర్. జోషి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయం వద్ద వారికి ఆలయ డిప్యూటీ ఈఓ హరేంద్రనాథ్, ఏఈఓ దేవరాజులు, ఏవీఎస్ఓ రాధాక ృష?మూర్తి, సూపరింటెండెంట్లు ముని చంగ్రాయులు, సురేష్, రమేష్ ఇన్స్పెక్టర్లు ప్రసాద్, చలపతి, సుబ్బరాయుడు, సుభాస్కర్ నాయుడు, ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న వారికి ఆలయ అధికారులు అమ్మవారి వస్త్రం, తీర్థప్రసాదాలను అందజేశారు.

అగ్ర నేతలు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి

విశాలాంధ్ర-కోట: ఎన్నికల ప్రచారంలో గూడూరు ను నెల్లూరు జిల్లాలో విలీనం చేస్తామని ఇచ్చిన మాటను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నిలుపుకోవాలని వైకాపా రాష్ట్ర సీఈసీ సభ్యులు పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. కోటలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో గూడూరు ను విలీనం చేయాలి లేదా గూడూరు జిల్లాగా చేయాలని జరుగుతున్న జే ఏ సి ఉద్యమంలో అన్ని పార్టీలతో కలిసి గూడూరు శాసనసభ్యులు పాసిం సునీల్ కుమార్ ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పలగాటి సంపత్ కుమార్ రెడ్డి, చెంచు రాఘవరెడ్డి దువ్వూరు రమణారెడ్డి,పాదర్తి రాధాక ృషా?రెడ్డి, చిల్లకూరు సాయి ప్రసాద్ రెడ్డి, దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి,సునీల్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఉప్పల శేషయ్య మహిళా అధ్యక్షురాలు షేక్ రేష్మ,ఇన్నమాల వెంకటాద్రి, సుధా రెడ్డి,పుట్టా నారాయణ, షేక్ మోయిన్ భాష, పాములూరు నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

పోలియో రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుదాం: పులివర్తి సుధా రెడ్డి

విశాలాంధ్ర-పాకాల: ఆంధ్ర రాష్ట్రాన్ని పోలియో రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ఇందుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరమని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పాకాలలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, ఆర్టీసీ బస్టాండ్, రైల్వే స్టేషన్ లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో పులివర్తి సుధా రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన పులివర్తి సుధా రెడ్డి కి కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు, ఆరోగ్య శాఖ సిబ్బంది స్వాగతం పలికారు. అనంతరం స్థానిక నాయకులతో కలిసి పిల్లలకు సుధారెడ్డి. పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పిచ్చాటూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం వైయస్సార్సీపి మండల కన్వీనర్ కె.వి చలపతి రాజు ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సత్యవేడు నియోజకవర్గం సమన్వయకర్త నూక తోటి రాజేష్ హాజరయ్యారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలు వేసి నివాళిఅర్పించారు. నూక తోటి రాజేష్ పాల్గొని నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి, పార్టీ శ్రేణులకు పంపిణీ చేశారు. అనంతరం పేదలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ఏపీ సర్వే ఉద్యోగుల సంఘం జిల్లా యూనిట్‌లో మునిశేఖర్ యాదవ్‌కు బాధ్యత

తిరుపతి జిల్లా యూనిట్ కార్యవర్గ సభ్యుడిగా ఎన్నిక

విశాలాంధ్ర-పిచ్చాటూరు: ఆంధ్రప్రదేశ్ సర్వే ఉద్యోగుల సంఘం తిరుపతి జిల్లా యూనిట్‌కు ఇటీవల నిర్వహించిన ఎన్నికల్లో పిచ్చాటూరు విఏస్‌కు చెందిన జీ.మునిశేఖర్ యాదవ్ కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికయ్యారు. తిరుపతి లో ఆదివారం నిర్వహించిన ఈ ఎన్నికల్లో జిల్లా యూనిట్‌కు సంబంధించిన వివిధ పదవులకు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో భాగంగా మునిశేఖర్ యాదవ్‌ను ఎగ్జిక్యూటివ్ మెంబర్ 5గా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారులు అధికారికంగా ప్రకటించారు. సర్వే ఉద్యోగుల సమస్యల పరిష్కారం, ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, సంఘ బలోపేతం దిశగా కొత్తగా ఏర్పడిన జిల్లా యూనిట్ కార్యవర్గం పనిచేస్తుందని ఎన్నికల ఫలితాల ప్రకటనలో పేర్కొన్నారు. కార్యవర్గ సభ్యుడిగా బాధ్యతలు స్వీకరించిన మునిశేఖర్ యాదవ్‌కు సర్వే ఉద్యోగులు, పిచ్చాటూరు మండల అధికారులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -ఓజిలి: మండల కేంద్రమైన ఓజిలి పాత పంచాయతీ కార్యాలయం ఆవరణములో ఆదివారం రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాదర్తి హరినాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూళ్లూరుపేట మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య పాల్గొన్నారు, ఆయన ముందుగా వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి అనంతరం భారీ కేకును కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరుణా రెడ్డి ,వైసీపీ నాయకులు దేశ రెడ్డి మధుసూదన్ రెడ్డి, సర్పంచ్ సురేష్ రెడ్డి, కొండూరు వెంకట సుబ్బరాజు, ప్రసాద్, కొండూరు దామోదర్ రాజు, షేక్ ఖాదర్ బాషా,, షుట్టా ప ృధ్వి మాచవరం మధు రెడ్డి, ప్రవీణ పలువురు పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

పల్స్ పోలియో విజవంతం: డాక్టర్ సుమంత్

విశాలాంధ్ర-యర్రావారిపాలెం: మండలం నెరబైలు పి హెచ్ సి పరిధి లో డాక్టర్ సుమంత్ పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుమంత్, డాక్టర్ ఆశ్రిత సంయుక్తంగా మాట్లాడుతూ చిన్నారుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఐదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలను వేసే కార్యక్రమం ప్రభుత్వం నిర్వహిస్తోంది అన్నారు. ఈ కార్యక్రమంలో మండలప్రధానకార్యదర్శి మహేష్ నాయుడు, కేశవులునాయుడు, మురళిమోహన్, గోపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

జగనన్న జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-యర్రావారిపాలెం: యర్రావారిపాలెం మండల వైయస్సార్సీపి పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు అంగరంగ వైభోగంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై స్థానిక నాయకులు గ్రామస్తులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. పార్టీ నేతలతో కలిసి జగనన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకల్లో మండల వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, జగనన్న అభిమానులు, మండల అధ్యక్షులు,జడ్పిటిసి, ఎంపీటీసీలు, సర్పంచులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

జెగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో నూకతోటి రాజేష్

విశాలాంధ్ర-సత్యవేడు: వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను పట్టణంలోని వైయస్సార్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న నూక తోటి రాజేష్ మాట్లాడుతూ వైయస్ఆర్సీపీ పార్టీ ఎప్పుడు కూడా పేదల పార్టీ అన్నారు. వైయస్ఆర్ హయాంలో పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. జగన్ జ ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు ఏపీఎం బాలాజీ రెడ్డి,బిరేంద్ర వర్మ, బుజ్జిరెడ్డి, బెల్ట్ రమేష్, వైస్ ఎంపీపీ శరవన, సోమశేఖర్, పెద్దిరెడ్డి వంశి రెడ్డి, కోఆప్షన్ సభ్యురాలు మస్తానమ్మ, పునీత్ కుమార్, ఎంపీ రవి, ఎంపీటీసీ బాలయ్య, పలని, పామూంజి రాజేష్ జోసఫ్, మాణిక్యం, రాబర్ట్, వెంకటేశులు పలువురు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.